



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**ఉగ్రవాదుల అంతమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం**

- 40 మంది వరకు పాక్ జవాన్లూ హతమయ్యారు
- మళ్లీ దాడులు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు
- మీడియా సమావేశంలో భారత సైన్యం ప్రకటన

11

# వీర జవాన్‌కు కన్నీటి వీడ్కోలు



- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- యాత్రలో కన్నీటి పర్యంతమైన తల్లిదండ్రులు
- అంతిమయాత్రలో పాడె మోసిన నారా లోకేష్
- పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రులు

2

*వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లి తండాలో అధికార లాంఛనాలతో ఆదివారం జరిగాయి. మంత్రి నారా లోకేష్ భౌతికకా యాన్ని సందర్శించి పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. కన్నీటిపర్యంతమైన తల్లిదండ్రులను చూసి భావోద్వేగానికి గురయ్యారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. అంతిమయాత్రలో పాడె మోశారు.*

## జవాన్ కుటుంబానికి రూ.50 లక్షల సాయం

- ఐదెకరాల భూమి, ఇంటి స్థలం, ఉద్యోగం
- స్మారక చిహ్నం, జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం
- కళ్లి తండా మురళీనాయక్ తండాగా మార్పు
- మీడియాతో మంత్రి నారా లోకేష్ వెల్లడి

2

తల్లిదండ్రుల శోకంతో

## గుండె బరువెక్కింది..

**వీరజవాన్ త్యాగం స్ఫూర్తి రగిలిస్తూనే ఉంటుంది**

**కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది**

**ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**

**అంతిమ వీడ్కోలు సందర్భంగా నివాళి**



అమరావతి (చైతన్యరథం): కళ్లితండాకు చెందిన వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పందిం చారు. వీర జవాన్‌కు అంతిమ వీడ్కోలు పలుకుతున్నాను. ఒక్కగానొక్క కొడుకును పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల శోకంతో నా గుండె బరువెక్కింది. దేశ రక్షణలో ప్రాణా లర్పించిన మురళీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది. అమరవీరుడు మురళీ నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం ఇస్తాం. 5 ఎకరాల సాగు భూమితో పాటు.. 300 గజాల ఇంటి స్థలం కేటాయిస్తాం. అదేవిధంగా ఆయన కుటుం బసభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం. మురళీనాయక్ నేడు మన మధ్య లేకపోయినా.. ఆయన దేశం కోసం చేసిన త్యాగం ఎప్పుడూ స్ఫూర్తి రగిలిస్తూనే ఉంటుందని తెలుపుతూ నివాళి ఘటించారు.

## సరికొత్త ఆవిష్కరణలతో గ్రోత్ ఇంజిన్

**- క్వాంటమ్ వ్యాలీతో నాంది**

**- సీఎం చంద్రబాబు నాయుడు**

*జాతీయ సాంకేతిక దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా సందేశ మిచ్చారు. ఏఐ ఆవిష్కరణ అనేది పురోగతికి ఇంజిన్..సాంకేతికత దాని ఇంధనం. జాతీయ సాంకేతిక దినోత్సవం మేము ఆవిష్కరణ స్ఫూర్తిని, సుపరిపాలనలో సాంకేతికత యొక్క పరివర్తన శక్తిని జరుపుకుంటాం. వ్యవసాయం నుంచి ఏఐ వరకు సాంకేతికత జీవితాలను విప్లవాత్మకంగా మారుస్తోంది..ఉత్పాదకతను పెంచుతోంది..మానవాళి యొక్క అతిపెద్ద సవాళ్లను పరిష్కరిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ పరివర్తనకు కేంద్రంగా క్వాంటమ్ వ్యాలీతో సమ్మిళిత, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి అభివృద్ధి చెందు తున్న సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకోవడానికి మేము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ప్రపంచం భారతదేశం ఎదుగుదలను చూస్తోంది..ఇప్పుడు తదుపరి ప్రపంచ ఆవిష్కరణ తరంగానికి నాయకత్వం వహించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు.*



## మురళీనాయక్ కుటుంబానికి అండగా ఉంటాం

- చిన్న వయసులోనే మరణం బాధాకరం
- వ్యక్తిగతంగా రూ.25 లక్షలు ప్రకటిస్తున్నా
- ఎప్పుడు ఏ అవసరమొచ్చినా సిద్ధంగా ఉన్నా
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెల్లడి

3

## అమ్మకు పాదాభివందనం

*మదర్స్ డే సందర్భంగా మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. నన్ను ఈ లోకానికి పరిచయం చేసింది అమ్మ. నడిపించిందీ..నడత నేర్పిందీ అమ్మే.. ఓడినా, గెలిచినా వెంట నిలిచిందీ అమ్మే. ఈ జీవితం ఇచ్చిన అమ్మకు మదర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ప్రతీ బిడ్డకు నిత్య స్ఫూర్తి మాతృమూర్తి. సహనం, త్యాగం, ప్రేమ మూర్తీభవించిన తల్లులందరికీ మదర్స్ డే సందర్భంగా పాదాభివందనం తెలుపుతూ ట్వీట్ చేశారు.*

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా శైలజ

**- ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఆలపాటి సురేశ్**

**- 22 నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

4

# చంద్రబాబుపై బి.వి. రాఘవులు గుడ్డి వ్యతిరేకత విడనాడాలి

## జగన్‌పై సానుకూల వైఖరి వల్లనే సీపీఎం బలహీన పడిందా?

ఉభయ తెలుగురాష్ట్రాలలో సీపీఎం బాగా బలహీనపడింది. ఇందుకు కొన్ని కారణాలున్నాయి. అందులో ఒకానొక ముఖ్యకారణం సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు ఎందుకో చంద్రబాబుపై గుడ్డి వ్యతిరేకత వైపు సీపీఎం పార్టీని ప్రభావితం చేయడం. రెండవది నాడు వై.ఎస్.రాజశేఖరరెడ్డి పాలనపై మెతక వైఖరి అవలంబించారు. నేడు జగన్ పట్ల కూడా సానుకూల వైఖరి ప్రదర్శిస్తున్నారు. నాసిరకం మద్యం పోసి జగన్ 35 లక్షల మంది పేదల ఆరోగ్యాన్ని నాశనం చేశారు. వైసీపీ పాలనలో భారీగా నాసిరకం మద్యంతో మరణాలు సంభవించాయి. రూ.60లు ఉన్న చీప్ లిక్కర్ క్వార్టర్ ధరను వైకాపా ప్రభుత్వం రూ.160లకు పెంచింది. ఈ ధరల పెరుగుదల వల్ల పేదల సంపాదన వేల కోట్లు జగన్ మాఫియా జేబుల్లోకి వెళ్లింది. దీనికి సిట్ ఆధారాలు కూడా సేకరించి కొన్ని అరెస్టులు కూడా చేసింది. మద్యం కుంభకోణంలో మూలవిరాట్లను కూడా కోర్టు ముందు నిలబెట్టాలని బి.వి.రాఘవులు ప్రకటన చేసి ఉంటే పేదలు సంతోషపడి ఉండేవారు. నాడు మద్యంపై నెల్లూరు కేంద్రంగా సీపీఎం గట్టి పోరాటం చేసింది. నాటికన్నా జగన్ పాలనలో నాసిరకం మద్యంతో పేదలను రోగగ్రస్తులను చేసినా దానిపై సీపీఎం గట్టి పోరాటాలు చేయలేదు. టీడీపీ అధికారంలో ఉంటే ఎగిరిపడే వారు.. జగన్ అధికారంలో ఉంటే మాత్రం మొక్కుబడి కార్యక్రమాలు చేస్తారు.

సాక్షి పత్రికకు బి.వి.రాఘవులు ఇచ్చిన ఇంటర్వ్యూ 11.5.2025న 2వ పేజీలో ప్రచురితమైంది. అందులో చంద్రబాబు ప్రభుత్వంపై గుడ్డి వ్యతిరేకత వ్యక్తమైంది. "భూసేకరణ తప్ప అమరావతిపై దృష్టి లేదని, కేంద్ర ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్నారన్న మాటే తప్ప నిధులు రాబట్టలేక పోతున్నారని, విద్య, వైద్యరంగాలకు.. బడ్జెట్ కేటాయింపుల్లో చిన్నచూపు తగదని రాఘవులు అన్నట్టుగా సాక్షి రాసింది. ఇది అసత్యం మాత్రమే. అమరావతిలో భూసేకరణ ఒక్కటే చూసి అక్కడ జరుగుతున్న రూ.50 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులు రాఘవులు ఎందుకు చూడలేకపోతున్నారు? ఇది గుడ్డి వ్యతిరేకత కాదా?

కేంద్రం నుంచి నిధులు రాబట్టలేదనే ఆరోపణ సరిమైంది కాదు. ఒక్క విశాఖ స్టీలు ప్లాంటకు సుమారు రూ.12 వేల కోట్లు సాధించిన విషయం రాఘవులకు ఎందుకు కనపడలేదు? కేంద్రమంత్రితో విశాఖ స్టీలు ప్లాంటును ప్రైవేటీకరించబోమని ప్రకటన చేయించింది నిజం కాదా? జగన్ పాలనలో విశాఖ ప్యాక్టరీ భూములమ్మమన్నది నిజం. నాడు వైసీపీ కేంద్రం నుంచి విశాఖ స్టీలు ప్లాంటుకు 33 మంది ఎంపీలున్నా నిధులు సాధించలేకపోయారు. ఇక విద్య, వైద్య రంగాలకు బడ్జెట్‌లో చిన్నచూపు చూశారనే ఆరోపణ కూడా వాస్తవం కాదు. పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధికి 2025-26 బడ్జెట్‌లో రూ.35,519 కోట్లు కేటాయించారు. ఐదేళ్లలో జగన్ ఒక్క డీఎస్సీ కూడా జరపలేదు. విద్యాశాఖ మంత్రి లోకేష్ మొదటి ఏడాదే డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ నియామకాలు చేయబోతున్నారు. వైద్యరంగానికి బడ్జెట్‌లో ఎన్నడూ లేని విధంగా రూ. 19,264 కోట్లు కేటాయించారు. 2024-25 బడ్జెట్ కన్నా 2025-26 బడ్జెట్‌లో వైద్య రంగానికి 14 శాతం అదనంగా నిధులు కేటాయించారు. ఈ వాస్తవాలు పరిశీలించి గుడ్డి వ్యతిరేకత విడనాడాలి. అలాగే సీపీఎంపై వైకాపా నీడ పడకుండా తగుజాగ్రత్తలు తీసుకుంటే పార్టీ అభివృద్ధి చెందుతుందని సానుభూతిపరులు ఆకాంక్షిస్తున్నారు.

చైతన్యరథం





# వీర జవాన్‌కు అంతిమ వీడ్కోలు

- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- యాత్రలో కన్నీటి పర్యంతమైన తల్లిదండ్రులు
- అంతిమయాత్రలో పాడె మోసిన నారా లోకేష్
- పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రులు



పుట్టపర్తి(చైతన్యరథం): వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లి తండాలో అధికార లాంఛనాలతో ఆదివారం జరిగాయి. మంత్రి నారా లోకేష్‌తో పాటు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, హోంమంత్రి అనిత, మంత్రులు అనగాని సత్యప్రసాద్, వంగలపూడి అనిత, సవిత, సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు. కళ్లితండాలోని నివాసం వద్ద మురళీ నాయక్ భౌతికకాయాన్ని సందర్శించిన లోకేష్ అశ్రు నివాళులర్పించారు. మురళీనాయక్ పార్థీవదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి సెల్యూట్ చేశారు. అనంతరం అగ్నివీర్ మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వారిని ఓదార్చారు. మురళీ నాయక్ స్నేహితులు, బంధువులను పరామ ర్శించారు. యుద్ధానికి ముందు వీరజవాన్ మురళీనాయక్ బంధువు, స్నేహితుడు రాజశే ఖర్‌తో జరిపిన వాట్సాప్ చాట్‌ను పరిశీలించారు. మురళీనాయక్ జ్ఞాపకాలను ఈ సంద ర్భంగా బంధువులు పంచుకున్నారు. అంత్యక్రియల్లో పాల్గొనేందుకు భారీసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. వీరజవాన్ మురళీ నాయక్ అంతిమ యాత్రలో పాల్గొన్న నారా లోకేష్ వీరజవాన్ పార్థీవదేహాన్ని స్వయంగా మోశారు. ప్రభుత్వ అధికారిక లాంఛనాల మధ్య మురళీ నాయక్ వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలను పూర్తి చేశారు. అంతకు ముందు ఉదయం నుంచి వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియల ఏర్పాట్లను మంత్రి లోకేష్ దగ్గరుండి పర్యవేక్షించారు. అధికారులతో మాట్లాడి ఏర్పాట్లను స్వయంగా పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, మాజీ మంత్రులు పల్లె రఘునా థరెడ్డి, కాలవ శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు పల్లె సింధూరారెడ్డి, ఎంఎస్ రాజు, జేసీ ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.









## కుటుంబానికి రూ.50 లక్షల సాయం

- ఐదెకరాల భూమి, ఇంటి స్థలం, ఉద్యోగం
- స్మారక చిహ్నం, జిల్లా కేంద్రంలో కాంస్య విగ్రహం
- కళ్లి తండా మురళీనాయక్ తండాగా మార్పు
- మీడియాతో మంత్రి నారా లోకేష్

గోరంట్ల (చైతన్యరథం): దేశం కోసం ప్రాణాలర్పించిన వీరజవాన్ మురళీనాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మురళీనాయక్ చిన్నప్పటి నుంచి సైనికుడు కావాలని కలలు కన్నారు. తాను చనిపోతే జాతీయ జెండా కప్పుకునే చనిపోతానని చెప్పారు. కుటుంబానికి ఏకైక బిడ్డ..చిన్నప్పుడు వాళ్ల అవ్వా,తాతలతో కలిసి పెరిగిన వ్యక్తి..దేశం కోసం చిన్న వయసులోనే చనిపోవడం బాధాకరం. సరిహద్దుల్లో సైనికుల త్యాగాల వల్లే మనం సురక్షితంగా ఉండగలుగుతున్నామని అన్నారు.

**కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థికసాయం**

వీరజవాన్ మురళీనాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షల పరిహారం, 5 ఎకరాల పొలంతో పాటు రూ.300 గజాల ఇంటి స్థలం ఇస్తామని సీఎం చంద్రబాబు చెప్పారని వివరించారు. వీరజవాన్ మురళీనాయక్ తండ్రికి ప్రభు త్వ ఉద్యోగం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. వీరజవాన్ మురళీనాయక్ కుటుంబానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు తనతో మాట్లాడారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌తోనూ మాట్లాడినట్లు వివరించారు. అంత్యక్రియలు సొంత భూమిలో నిర్వహిస్తున్నందున అక్కడే మెమోరియల్ కూడా నిర్మించాలని నిర్ణయిం చాం. జిల్లా కేంద్రంలో వీరజవాన్ మురళీనాయక్ కాంస్య విగ్రహం కూడా ఏర్పాటు చేసి భారతీయులు మురళీ నాయక్‌ను ఆదర్శంగా తీసుకునే విధంగా చర్యలు తీసు కుంటామని తెలిపారు.

**కళ్లితండాకు మురళీనాయక్ తండాగా పేరుమార్పు**

శత్రువులతో పోరాడుతూ వీరమరణం పొందిన అమరజవాన్ మురళీనాయక్ స్వగ్రా మం కళ్లితండాను మురళీనాయక్ తండాగా పేరు మార్చాలని సర్పంచ్, గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. దీంతో కళ్లితండాను మురళీనాయక్ తండాగా పేరు మారుస్తామని, తామంతా సైనికులకు అండగా ఉంటామని మంత్రి చెప్పారు.

చైతన్యరథం

# మురళీనాయక్ కుటుంబానికి అండగా ఉంటాం

- చిన్న వయసులోనే మరణం బాధాకరం
- వ్యక్తిగతంగా రూ.25 లక్షలు ప్రకటిస్తున్నా
- ఎప్పుడు ఏ అవసరమొచ్చినా సిద్ధంగా ఉన్నా
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ వెల్లడి
- మురళీనాయక్ అంత్యక్రియలకు హాజరు





గోరంట్ల (చైతన్యరథం): మన దేశం ఎప్పుడూ యుద్ధం కావాలని కోరుకోలేదు.. పొరుగు దేశాల మీద యుద్ధాలు చేసింది లేదు..మనల్ని మనం సంరక్షించుకోవడానికి తప్పని పరిస్థితుల్లో యుద్ధం చేస్తున్నాం..పాకిస్థానే ఈ పరిస్థితికి కారణమని ఉపముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. కాళ్ల బేరానికి వచ్చి కాల్పుల విరమణ ప్రకటించిన మూడు గంటల్లోనే పాకిస్థాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి తోక జాడించిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో వీర మరణం పొందిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితం డాకు చెందిన అమర జవాన్ మురళీనాయక్ భౌతికకాయానికి నివాళులర్పించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. మురళీనాయక్ తల్లిదండ్రులు జ్యోతిబాయి, శ్రీరాం నాయక్‌లను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చిన్న వయసులో యుద్ధంలో ప్రాణా లు కోల్పోవడం బాధాకరమన్నారు. మురళీ నాయక్ తన అభిమాని అని తెలిసి చాలా బాధ కలిగింది. నాయక్ అందరికంటే దేశాన్ని ప్రేమించే వ్యక్తి. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. జోహార్ మురళీనాయక్ అంటూ నినదించారు. అగ్నివీర్‌గా 2022లో విధుల్లో చేరిన నాయక్(23) రైల్వే ఉద్యోగం వచ్చినా కాదనుకుని దేశం కోసం పనిచేయాలనుకున్నాడు. అవసరమైతే దేశం కోసం ప్రాణాలు ఇస్తానని చెప్పి సైన్యంలో చేరి ప్రాణాలు కోల్పోవాల్సి రావడం బాధాకరం. చిన్న వయసులోనే యుద్ధంలో మృతిచెందడం తీవ్రంగా కలచివేసిందన్నారు.

### కుటుంబానికి రూ.25 లక్షల వ్యక్తిగత సాయం

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు తరపున మురళీనాయక్ కుటుంబాన్ని పరామ ర్శించేందుకు వచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50 లక్షలు ఆర్థికసాయం చేయాలని నిర్ణయించాం. ఆ కుటుంబానికి ఐదు ఎకరాల స్థలం, 300 గజాల ఇంటి స్థలంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తాం. మురళీనాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేస్తాం. ఆ కుటుంబానికి ఇంకా ఎలాంటి సాయం కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. నా వ్యక్తిగతంగా రూ.25 లక్షల సాయం ప్రకటిస్తున్నా. ఉగ్రవాదులు దేశం మీద దాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. కాల్పుల విరమణను ఉల్లంఘించారు. కాల్పుల విరమణ శాంతికి ఒప్పందం కాదు. ప్రత్యేక పరిస్థితుల్లో పాకిస్థాన్ కాళ్ల బేరానికి వచ్చింది. కాళ్ల బేరానికి వచ్చిన మూడు గంటల్లోనే ఉల్లంఘనకు పాల్పడిందన్నారు. ఉగ్రదాడికి వారం రోజుల ముందు పాకిస్థాన్ ఆర్మీ జనరల్ ఉగ్రవాదులను ప్రేరేపించి దాడికి ఉసిగొల్పారు. అనేక మంది అమాయకుల ప్రాణాలు అన్యాయంగా బలిగొన్నారు. కాల్పుల విరమణ అని ఒప్పుకొని దాన్ని ఉల్లంఘించారు. వీటన్నింటికీ ఎక్కడో ఒక చోట ముగింపు పలకా లి. మోదీ ప్రభుత్వం సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, శ్రీమతి సవిత, పార్లమెంటు సభ్యులు పార్థసారథి, ఎమ్మెల్యేలు అరవ శ్రీధర్, దగ్గుబాటి ప్రసా ద్, పల్లె సింధూరరెడ్డి, ప్రం.ఎస్.రాజు, హౌడా చైర్మన్ టి.సి.వరుణ్, పార్టీ ప్రధాన కార్య దర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, పార్టీ నాయకులు తాతంశెట్టి నాగేంద్ర, భవానీ రవికు మార్, పత్తి చంద్రశేఖర్, ఈశ్వర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వీరజవాన్ అంత్యక్రియల్లో మంత్రి సత్యకుమార్

*భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు*

శ్రీ సత్యసాయి జిల్లా(చైతన్యరథం): ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన వీరజ వాన్ మురళీనాయక్ అంత్యక్రియల్లో వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొ న్నారు. భౌతిక కాయాన్ని సందర్శించి అశ్రు నివాళులర్పించారు. పార్థివ దేహంపై పుష్ప గుచ్ఛాన్ని ఉంచి కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం మురళీనాయక్ తల్లిదండ్రులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. యుద్ధానికి ముందు బంధువులు, స్నేహితులతో చేసిన వాట్సాప్ చాట్ గురించి తెలుసుకుని మరింత భావోద్వేగానికి గురయ్యారు. అంతిమ యాత్రలో పాల్గొన్న ఆయన పార్థివదేహాన్ని స్వయంగా మోశారు.

## మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

**మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**



అమరావతి (చైతన్యరథం): మహిళామ తల్లులు, మాతృమూర్తులకు 'మదర్స్ డే' సంద ర్భంగా రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనుక్షణం అంతులేని ప్రేమను కురిపించే అమ్మ తమూర్తి అమ్మ..బిడ్డలను నవమాసాలు మోసి, కని, పెంచి, పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదిద్దే ప్రతి అమ్మకు శతకోటి వందనాలు. స్వచ్ఛమైన ప్రేమ, ఆప్యాయత, అనురాగాలతో అనునిత్యం కంటికి రెప్పల బిడ్డలను కాపాడుకునే మాతృ మూర్తులకు పాదాభివందనాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం మహిళామ్మ తల్లుల అభివృద్ధి, సంక్షేమం, సాధికారతకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

# లిక్కర్ స్కామ్‌ను నడిపిందే జగన్‌రెడ్డి

- ఆయనకు ఉచ్చు బిగుసుకునేసరికి కొత్త నాటకాలా?
- విషయం పక్కదారి పట్టించేందుకు చిన్నిపై ఆరోపణలు
- నాడు ఎంపీగా ఉంటూనే జగన్‌కు కోవర్టుగా పనిచేశావ్
- దమ్ముంటే ఆరోపణలకు ఆధారాలు బయటపెట్టాలి
- నిన్ను వదలను..నీ చిట్టా మొత్తం బయటపెడతా
- బ్యాంకులు, ఫైనాన్స్ సంస్థలనే మోసగించావు
- నీ అవినీతిపై ఈడీ, సీబీఐకు లేఖ రాస్తున్నా
- కేశినేని నానిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ధ్వజం



విజయవాడ(చైతన్యరథం): కేశినేని నానిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఫైర్ అయ్యా రు. చంద్రబాబు రాజకీయ భిక్ష పెడితే నాడు విశ్వాసం లేకుండా ఆయనపైనే విమర్శలు చేశారని ధ్వజమెత్తారు. టీడీపీ ఎంపీగా ఉంటూనే..జగన్‌కు కోవర్టుగా పనిచేశారు. 2019-24 వరకు చంద్రబాబు, లోకేష్, నేను, ఇతర నేతలు మద్యం కుంభకోణంపై గళ మెత్తాం. జగన్, అండ్ కో మద్యం మాఫియాపై పోరాటాలు చేశాం. అవినీతి సొమ్ము మొత్తం తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుతుందని ఆ రోజే చెప్పాం. అయినా నాడు జగన్‌పై ఒక్క మాట కూడా మాట్లాడలేదు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత లిక్కర్ మాఫియాపై సిట్ విచారణ చేపట్టిందన్నారు. కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి సూత్రధారిగా మొత్తం వ్యవహారం నడిచిందని సిట్ నిర్ధారించింది. ఇప్పుడు జగన్ మెడకు ఉచ్చు బిగుసుకునే పరిస్థితి ఏర్ప డింది. దీంతో విషయం పక్కదారి పట్టించేందుకు జగన్ కొత్త నాటకాలు ప్రారంభించా డు. కేశినేని నానిని అడ్డం పెట్టుకుని ఎంపీ కేశినేని చిన్నిపై ఈడీకి ఫిర్యాదు చేసినట్లు హడావుడి చేస్తూ నాటకానికి తెరలేపారు. నాని ఆడుతున్న నాటకానికి ముగింపు పలికేలా చేస్తామని హెచ్చరించారు.

### అప్పులు చెల్లించకుండా ఎగవేశావ్..నువ్వా మాట్లాడేది

విజయవాడలో పెద్ద హోటల్ కడతామని ఎనిమిదిన్నర కోట్లు బ్యాంకుల నాని, అతని భార్య కలిసి అప్పు తీసుకున్నారు. కేశినేని హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఉన్న రికార్డులు కూడా చూపిస్తున్నాం. ఈ ఆధారాలను అధికారులకు ఇచ్చి విచారణ చేయాలని ఈడీని కోరుతున్నాం. తర్వాత కేశినేని హోటల్స్ ప్రైవేటు లిమిటెడ్ పేరును కేశినేని హారిక పేరుతో మార్చారు. ఇందులో కూడా డైరెక్టర్లు కేశినేని నాని, పావని, హేమా చౌదరి డైరెక్టర్లుగా ఉన్నారు. ఆ తర్వాత వీరంతా డైరెక్టర్లుగా తప్పుకుని అతని దగ్గర పనిచేసే రాము, హేమంత్‌లను డైరెక్టర్లుగా చేశారు. ఇప్పుడు ఆ హోటల్స్ మీద వచ్చే ఆదాయాన్ని కేశినేని నాని తింటున్నాడు. బ్యాంకుకు తీసుకున్న అప్పు మాత్రం చెల్లించకుండా తప్పుకుంటున్నాడు. నాని కుటుంబసభ్యులు బయటకు వెళ్లి జీతగాళ్లను డైరెక్టర్లుగా ఎందుకు చేశారో నాని చెప్పాలని ప్రశ్నించారు. జగన్‌ను కేసు నుంచి బయ టపడేయాలనే నాని అబద్ధాలు చెబుతున్నారు. ఈడీకి కేశినేని చిన్ని పేరు చెప్పడం ద్వారా అసలు విషయాన్ని దారి మళ్లించాలని చూస్తున్నారు. బ్యాంకు రుణం తీసుకుని రూపాయి కట్టకుండా మోసం చేసిన నువ్వా విలువల గురించి మాట్లాడేదని ప్రశ్నించారు.

### నీ అక్రమాలపై ఈడీకి లేఖ రాస్తున్నాను

కేశినేని చిన్నికి లిక్కర్ స్కామ్‌తో సంబంధం లేదనేది వాస్తవం. ఇప్పుడు లిక్కర్ స్కాం గురించి మాట్లాడుతున్న నాని 2019-24 మధ్య ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించా రు. చిన్ని తన వ్యాపారాలకు సంబంధించి ప్రజల నుంచి రెండు శాతం జీఎస్టీ వసూలు చేస్తూ ప్రభుత్వానికి ఐదు శాతం జీఎస్టీ చెల్లిస్తున్నారు. అదీ చిన్ని నిజాయితీ. కేశినేని నాని వంటి విషపురుగు పార్టీలో ఉండకూడదనే చంద్రబాబు దూరం పెట్టారు. నేడు సాక్ష్యాలు, ఆధారాలు లేకుండా బురద జల్లడం వైసీపీకి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి, కేశినేని చిన్నికి సంబంధం ఉందని ఈడీకి ఇచ్చిన లేఖలో నాని రాయడం ఆయన కొత్త నాటకానికి, అబద్ధాలకు నిదర్శనమన్నారు. లిక్కర్ స్కాం వ్యవహా రం నడిపిన జగన్ పేరు ఎక్కడా ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. అంటే కేసిరెడ్డి, ఇతర నిందితులకు శిక్ష పడినా పర్లేదు.. జగన్‌ను కేసు నుంచి కాపాడాలనే చేస్తున్నారా? అని ప్రశ్నించారు. జగన్ వెనక ఉండి కేశినేని నానితో నాటకాలు ఆడిస్తున్నారనే కదా అర్థం. త్వరలోనే నాని చేసిన ఒక్కొక్క మోసాన్ని ప్రజల ముందుకు తీసుకువస్తాం. దొంగ డాక్యుమెంట్లు, దొంగ అగ్రిమెంట్లు చేసుకుని బ్యాంకు లనే మోసం చేసిన చరిత్ర. ఫైనాన్స్ కంపెనీల నుంచి అప్పులు తీసుకుని బస్సులు కొన్న చరిత్ర. వాటిని చెల్లించకుండా కేశినే ని ట్రావెల్స్‌ను మూసివే స్తున్నట్లు ప్రకటించి ఫైనాన్స్ సంస్థలను మోసం చేశాడని ధ్వజ మెత్తారు.

### వదిలేది లేదు..చిట్టా మొత్తం బయటపెడతా

కేశినేని నాని గుర్తు పెట్టుకో.. ఈడీ, సీబీఐకి నీ అవినీతి గురించి లేఖలు రాసి ఆధా రాలు అందిస్తాను. ఇటువంటి మోసగాళ్లను ప్రజలు కూడా నమ్మవద్దని కోరుతున్నా. నేను చెప్పేది ఆరోపణలు, విమర్శలు కాదు..వాస్తవాలని స్పష్టం చేశారు. ఆయన చేసిన ఆరోప ణలకు దమ్ముంటే ఆధారాలు బయటపెట్టి మాట్లాడాలని హితవుపలికారు. విష యం పక్కదారి పట్టాలనో.. జగన్‌ను కేసు నుంచి తప్పించేలా ప్రజలను మాయ చేయా లనో ఆరోపణలు చేస్తున్నాడు. మద్యం కుంభకోణం మొత్తం జగన్ ఆదేశాలతో జరిగిం దన్నది జగమెరిగిన సత్యం. జగన్‌ను కాపాడటమే లక్ష్యంగా నాని పని చేస్తున్నారు.. ఆధారాలు లేవు కాబట్టే ఆరోపణలకు పరిమితం అయ్యారు. ఒకే నెంబర్‌పై పది బస్సుల ను నడిపిన చరిత్ర కేశినేని నానిది. ఇటువంటివి చంద్రబాబు సహించరు కాబట్టే ఆనాడు అధికారు లు చర్యలు తీసుకున్నారు. అదే బస్సులు ఆపేస్తున్నట్లు కలరింగ్ ఇచ్చిన నాని తర్వాత అప్పులు మొత్తం ఎగ్గొట్టాడు. ఈ వ్యవహారంపైనా ఈడీ, సీబీఐ కూడా స్పందించి విచా రణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

చైతన్యరథం

# సౌదీ అరేబియాలో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాలు

- **తెలుగు సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**
- **పాల్గొన్న టీడీ జనార్దన్, సినీనటి ప్రభ, రామకృష్ణ**
- **ప్రపంచవ్యాప్తంగా నిర్వహణ అభినందనీయం**
- **మహనీయుడికి ఘనమైన నివాళిగా ఉద్ఘాటన**








సౌదీ అరేబియా: ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలలో వైభవంగా జరుగుతున్నాయి. తాజాగా ఈ వేడుకలు సౌదీ అరేబియాలో "సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య" ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ తనయు లు నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పోలిట్ బ్యూరో సభ్యులు టి.డి.జనార్దన్, ప్రముఖ సినీనటి ప్రభ, నందమూరి బెనర్జీ, నంద మూ రి బిజిలి తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య అధ్యక్షులు కోనేరు ఉమామహేశ్వరరావు, ఈవెంట్ చైర్ కందిబేడల వరప్రసాద్, "సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య" కార్యవర్గ సభ్యులు, ఇతర తెలుగు సంస్థలు సహాయ, సహ కారాలతో ఈ వేడుకలు నిర్వహించారు.

### తెలుగు ప్రజల గుండెల్లో చిరకాలం గుర్తుండేది ఎన్టీఆర్

ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి.జనార్దన్ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నాం. ఇప్పుడు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ప్రతి దేశంలో జరుపుకుంటున్నాం. ఎన్టీఆర్ రాజకీయ, సినీరంగాల్లో చెరగని ముద్ర వేశారు. మనకు రాముడు, కృష్ణుడు తెలుసు.. అలాగే శాలివాహన రాజులు తెలుసు.. ఆ తర్వాత తెలుగు ప్రజలు చిరకాలం గుండెల్లో పెట్టుకునేది ఎన్టీఆర్‌నే. ఆయన తన సినిమాల ద్వారా మంచి సందేశాన్ని సమాజానికి అందించారు. ఎన్టీఆర్ నటించారు అనేకన్నా జీవించారు అని చెప్పడం సబబు. రాజకీ యాల్లో ఆయన ఏం చెప్పారో అదే చేశారు. నాయకుడిగా ప్రజల మనసులు గెలుచుకు న్నారని అన్నారు. నందమూరి బెనర్జీ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబి యా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు. సినీరంగంలో ఎన్టీఆర్ ఖ్యాతిని మరో నటుడు అందుకోలేరు. ఆయన తను నటించే పాత్రల్లో జీవించేవారు. ఒక్కో సినిమాలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి కూడా ప్రేక్షకులను మెప్పించారు. మరో నటుడికి సాధ్యం కాని ఎన్నో ఘనతలు ఎన్టీఆర్ వెండితెరపై సుసాధ్యం చేశారని అన్నారు.

### ఎన్టీఆర్ అభిమానులకు కృతజ్ఞతలు

ప్రముఖ నటి ప్రభ మాట్లాడుతూ ఎన్టీఆర్ హీరోయిన్‌ను అయినంత మాత్రాన నాపై ఇంత ప్రేమ, గౌరవం చూపిస్తున్న ఎన్టీఆర్ అభిమానులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. టి.డి.జనార్ధన్ నన్ను గుర్తుపెట్టుకుని ఈ కార్యక్రమానికి పిలిచారు. ఆయనకు నా కృత జ్ఞతలు. ఎన్టీఆర్ జీవితంలోని ఎన్నో విశేషాలతో తారకరామం అనే పుస్తకం రాయడం అభినందనీయం. ఎన్టీఆర్ నటుడిగా ఎన్నో పౌరాణిక, సామాజిక, జానపద పాత్రలతో ప్రేక్షకుల మనసుల్లో చిరస్మరణీయులు అయ్యారు. ఆయన రాముడిగా, కృష్ణుడిగా, రావ ణాసురుడిగా, దుర్యోధనుడిగా..ఇలా ఎన్నెన్నో పౌరాణిక పాత్రలతో గుర్తుండిపోయారు. ఎన్టీఆర్ పిల్లలు కూడా ఆయన వారసత్వాన్ని ఘనంగా ముందుకు తీసుకువెళ్తున్నారు. పురందేశ్వరి ఢిల్లీ రాజకీయాల్లో గొప్ప స్థాయిలో ఉండటం మనందరికీ గర్వకారణం. ఇంత ఘనంగా కార్యక్రమం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రపంచవ్యాప్తంగా వేడుకలు సంతోషంగా ఉంది

ఎన్టీఆర్ తనయులు నందమూరి రామకృష్ణ ప్రసంగిస్తూ నందమూరి కుటుంబంపై మీరు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు కడుపు నిండిపోతోంది. ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుక లు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, ఇంత ఘనంగా కార్యక్ర మం నిర్వహించిన సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య వారికి కృతజ్ఞతలు తెలిపారు. సౌదీ అరేబియా తెలుగు సమాఖ్య కమిటీ సభ్యులు ఉమామహేశ్వరరావు, వేడుకలను దేశదేశా ల్లో ముందుండి నిర్వహిస్తున్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి.జనార్ధన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుజాతి మనది నిండుగ వెలుగు జాతి మనది అన్నట్లు మన తెలుగు వారు ఏ దేశంలో ఉన్నా మన తెలుగుతేజం, తెలుగు గౌరవం, ప్రత్యేకత చాటు కుంటాం..ఎన్టీఆర్ నటుడిగా ఎన్నో పౌరాణిక, సామాజిక, జానపద పాత్రల్లో అద్వితీయ నటన చూపించారు..ఆయన తను పోషించి ప్రతి పాత్రకు ఒక డిక్షనరీగా మారారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుడి సినీ వజ్రోత్సవం ఖండ ఖండాంతరాలు దాటి సౌదీ అరేబియాలో నిర్వహించటం ఒక గొప్ప సంచలనమని అన్నారు. ఈ సందర్భంగా నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేలాదిగా హాజరైన వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమాన్ని కార్యవర్గసభ్యులు నాగశేఖర్ చందగాని, శర్మ చివుకుల, కె.వి.ఎన్. రాజు, దిలీప్ నాట్యం, రోహిత్ నంద, కిషోర్ అద్దంకి, సలీంషేఖ్, హరికిషన్, ఎన్.వి.బి. కె.కిషోర్, మాజీద్, పాపారావు జుజ్జవరపు, శివ సిరిగిన, శ్రీనివాస్ గుబ్బాల, మనోహర్ ప్రసాద్, విజయ్‌కుమార్ సుంకవల్లి, అనిత చెందగాని, రాజ్యలక్ష్మి, భ్రమర, శారద, కాశ్మీరా సహకారంతో విజయవంతంగా నిర్వహించారు. ఎన్ఆర్ఐ వింగ్ గ్లోబల్ నెట్‌వ ర్క్ వైస్ చైర్మన్ అశ్విన్ అట్లూరి పర్యవేక్షణలో ఏర్పాట్లు జరిగాయి.

# మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా శైలజ

## *ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఆలపాటి సురేశ్ - 22 నామినేటెడ్ పోస్టుల భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు*

అమరావతి (చైతన్యరథం): ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఆదివారం సాయంత్రమే ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో–ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్ చైర్మన్ సహా పలు డీసీసీబీ చైర్మన్లను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరి కొన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసింది. ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయ పాటి శైలజ (అమరావతి జేఏసీ)ని, ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఆలపాటి సురేశ్ (అమరావతి జేఏసీ)ని నియ మించింది. మొత్తం 22 పదవులను భర్తీ చేసింది.

**నామినేటెడ్ పోస్టుల వివరాలు:**

1. ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ బోర్డు జెడ్.శివప్రసాద్, నెల్లూరు సిటీ
2. విద్య, సంక్షేమ మౌలికవసతుల అభివృద్ధి కార్పొరేషన్, ఎస్.రాజశేఖర్, కుప్పం
3. ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ సుగుణమ్మ, తిరుపతి
4. ఏపీ కార్మిక సంక్షేమ బోర్డు, వెంకట శివుడు యాదవ్, గుంతకల్
5. ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు వలవల బాబ్జీ, తాడేపల్లిగూడెం
6. ఏపీ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్, బురుగుపల్లి శేషారావు, నిడదవోలు
7. ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్, పితల సుజాత, భీమవరం
8. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, దివాకర్‌రెడ్డి, తిరుపతి
9. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వాణి వెంకట శివప్రసాద్ పెన్నుబోయిన, ఏలూరు
10. ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ రవి వేమూరు, తెనాలి
11. ఏపీ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, మాలేపాటి సుబ్బానాయుడు, కావలి
12. ఏపీ ఎస్సీ కమిషన్, కె.ఎస్.జవహర్ కొవ్వూరు
13. ఏపీ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య, పెదిరాజు కొల్లు, నరసాపురం
14. ఏపీ కుమ్మరి శాలివాహన సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్, పేరేపి ఈశ్వర్, విజయవాడ ఈస్ట్
15. ఏపీ వడ్డెర సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్, మల్లెల ఈశ్వరరావు, గుంటూరు వెస్ట్
16. ఏపీ ట్రైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య, ఆకాసపు స్వామి, తాడేపల్లిగూడెం
17. ఏపీ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ, లీలాకృష్ణ, మండపేట, జనసేన
18. ఏపీ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, రియాజ్, ఒంగోలు జనసేన
19. ఏపీ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్, పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి, జనసేన
20. ఏపీ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ సోల్ల బోజ్జిరెడ్డి, రంపచోడవరం, బీజేపీ
21. ఏపీ మహిళా కమిషన్, రాయపాటి శైలజ, అమరావతి జేఏసీ
22. ఏపీ ప్రెస్ అకాడమీ, ఆలపాటి సురేష్, అమరావతి జేఏసీ

# రెండో పంటకు సాగునీరు ఓ చరిత్ర

- 5.24 లక్షల ఎకరాలకు ఇదే తొలిసారి
- ఉమ్మడి నెల్లూరు జిల్లా రైతాంగానికి మేలు
- తిరుపతి, శ్రీకాళహస్తిలో నీటి ఎద్దడికి చర్యలు
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు(చైతన్యరథం): ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు సంబంధించి 5.24 లక్షల ఎకరాల (రబీ) రెండో పంటకు నీరు అందించడం ఒక చరిత్ర అని రాష్ట్ర దేవాదా య, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూ రు సంతపేటలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా రైతాంగానికి గతంలో ఎన్నడూ లేని విధంగా సోమశిల ద్వారా రెండో పంటకు సాగునీరు విడుదల చేయడం చరిత్రలో మొదటిసారి అన్నారు. గతంలో ఏనాడు నాన్ డెల్టాకు నీళ్లు విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఇచ్చిన సహకారం, కృష్ణా జలాలు, పెన్నా పరీవాహక ప్రాంతంలో సమృద్ధి నీరు, సోమశిల, కండలేరులలో మిగులు జలాలు, సక్రమ నీటి నిర్వహణ సామర్థ్యంతో డెల్టాతో పాటు నాన్ డెల్టాకు నీటి విడుదల సాధ్యమైందన్నారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో అత్యధికంగా లక్షా 80 వేల ఎకరాలకు ఇవ్వడమే జరిగిందని, రెండో పంటకు ఐదు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడం ఇదే తొలిసారి అని వివరించారు. పెరిగిన పెన్నా ఆయ కట్టును అనుసరించి పెన్నా డెల్టాలోని 2 లక్షల ఎకరాలకు 22 టీఎంసీల నీరు, అలాగే నాన్ డెల్టాలోని నాలుగు కాలువలు ద్వారా లక్షా 64 వేల ఎకరాలకు 16 టీఎంసీల నీటి ని అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 16 టీఎంసీలు నీటిని నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు నియోజక వర్గాలలోని 36 వేల ఎకరాలకు, అలాగే తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు తదితర నియోజకవర్గాలలోని లక్షా 24 వేల ఎకరాలు మొత్తం కలిపి 5.24 లక్షల ఎకరా లకు రెండో పంటకు సాగునీటిని అందిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా తిరుపతి, శ్రీకాళహస్తి వంటి పుణ్యక్షేత్రాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా కండలేరు జలాశయం లో పది టీఎంసీల నీటిని ఎక్కువ పరిమాణంలో నిల్వ చేశామన్నారు.

### ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం

గత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తిగా నిర్వీర్యం చేసిన దశ నుంచి నేడు ఇరిగేషన్ ప్రాజెక్టు లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇరిగేషన్ కాలువలపై స్వయంగా పర్య టిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు అని వివరించారు. ముఖ్యమంత్రి నెల్లూరు జిల్లా మొదటి పర్యటనలోనే సోమశిల ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించటమే కాకుండా సోమశిల హైలెవెల్ కెనాల్‌కు నిధులు మం జూరు చేశారన్నారు. మెట్ట ప్రాంత రైతాంగానికి ప్రాధాన్యతనిస్తూ సాగునీరు అందించే కార్యక్రమంతో పాటు పరిశ్రమల స్థాపనకు సైతం బాధ్యత తీసుకుంటామని ఇటీవల జిల్లా పర్యటనలో ముఖ్యమంత్రి తెలిపారన్నారు. సామాన్య మధ్యతరగతి రైతాంగంపై నిబద్ధత గల ప్రభుత్వం తమదన్నారు. అదేవిధంగా మంగళగిరి, నెల్లూరు నగర పరిధి లోని భగత్‌సింగ్ కాలనీ తదితర ప్రాంతాల్లో వాగు పోరంబోకు, నదీ పరివాహక ప్రాంతా ల్లో ఇబ్బంది లేని ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు ఇటీవల మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి ఆమోదించారన్నారు. సోమశిల గేట్లు మార్పిడి, రోప్, గ్రీజింగ్ పనుల టెండర్లు పూర్తి అయ్యాయని త్వరలో చేపడతామని వివరించారు.

### మురళీనాయక్‌కు ఘన నివాళి

పాకిస్తాన్‌తో జరుగుతున్న విరోచిత పోరాటంలో అమరుడైన శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు. అమర జవాన్ కుటుంబానికి తామందరూ రుణపడి ఉంటామన్నారు. ఘనమైన ప్రజాస్వామ్యదేశమైన మన భారతదేశాన్ని ఎదుర్కొనే శక్తి ఉగ్రవాదమే విధానంగా మనుగ డ సాగిస్తున్న పాకిస్థాన్‌కు లేదన్నారు. అమాయక భారతీయ మహి ళల సింధూరాన్ని తుడి చేసిన ముష్కర పాకిస్తాన్‌కు ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన మహిళా అధికారుల ఆధ్వర్యం లో మహిళా శక్తిని ఘనంగా చాటుతూ ఆపరేషన్ సింధూర్ నిర్వహిస్తున్నారని తెలిపారు.

### 27 నుంచి 29 వరకు కడపలో మహానాడు

ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీని వాసరావుల ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి 29 వరకు మూడురోజుల పాటు కడప శివార్లలో మహానాడు నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యత్వ నమోదులో ఆత్మకూ రు నియోజవర్గం రాష్ట్రంలో మూడవ స్థానం, అలాగే శాశ్వత సభ్యత నమోదులో రెండవ స్థానంలో కొనసాగుతున్నట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మహానాడుకు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

### 22 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

అనంతరం 22 మందికి రూ.37,25,213 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 205పేద కుటుంబాలకు రూ.2,59,28,251 ఆర్థిక లబ్ది ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందజేయడం జరిగిందని తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలతో కూటమి పాలన





- ఆయన స్ఫూర్తి నింపేందుకే గురుకులాల్లో విగ్రహాలు
- విదేశీ విద్య పథకాన్ని తిరిగి ప్రారంభిస్తాం
- గురుకుల, వసతిగృహాలకు నాణ్యమైన బియ్యం
- ప్రజలకు మెరుగైన సేవలకే సచివాలయాల రేషనలైజేషన్
- సాంఘిక సంక్షేమ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

అంబేద్కర్/కోనసీమ/పలివెల/వాడపాలెం (చైతన్యరథం): అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఆదివారం కొత్తపేట మండలం పలివెల పెద్దపేట గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలసి మంత్రి అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కొత్తపేట మండలం వాడపాలెంలో మంచినీటి పథకం, సచివాలయ భవనం, సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ ఇచ్చిన రిజర్వేషన్ల ఫలితంగానే సమాజంలో వెనుకబ డిన తరగతుల వారు ఉన్నత స్థాయికి చేరారన్నారు. ఎటువంటి సదుపాయాలు లేని పరిస్థితుల్లో కూడా అంబేద్కర్ విదేశాలు వెళ్లి ఉన్నత చదువులు అభ్యసించి దేశానికి గర్వకారణంగా నిలిచారన్నారు. నేటి యువత కూడా ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థాయిలను చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువులతోపాటు ఉద్యోగాలు ఉపాధి సంపాదించడం కూడా ముఖ్యమన్నారు. అంబేద్కర్ ఆశయాలు కనుగుణంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ వసతిగృహా ల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని వివరించారు. రానున్న విద్యా సంవత్స రం నుంచి గురుకులాలు వసతిగృహాల విద్యార్థులకు కాస్మోటిక్ కిట్స్ ఇవ్వడంతో పాటు, నాణ్యమైన బియ్యంతో భోజనం అందిస్తామన్నారు. రూ.143 కోట్లతో సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు నిర్వహిస్తున్నామన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యకు పేరు మార్చి జగన్ అంబేద్కర్ అవమానించారని, అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని పునః ప్రారంభి స్తామన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిని విద్యార్థుల్లో రగిలించేందుకు ప్రతి గురుకులంలో అంబే ద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. పేద విద్యార్థులను సమాజంలో గొప్ప స్థాయికి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు తపన పడుతున్నారన్నారు. నేటి యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సహకారాన్ని అందిపుచ్చుకుని ఉన్నత చదువులు అభ్యసించి ఉన్న త పదవులు అధిరోహించాలని, వ్యాపారవేత్తలుగా ఎదగడానికి కృషి చేయాలని సూచిం చారు. సచివాలయాలపై మాట్లాడుతూ ఆస్పిరేషనల్ సెక్రటరీ ద్వారా గ్రామాల్లో ఆర్టీజీఎస్ సేవలు అందిస్తామన్నారు. ఇప్పటికే మనమిత్ర వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా ప్రజలకు సులభతరంగా సేవలు అందిస్తున్నట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పీ 4 ద్వారా సమాజంలో పేదరికం లేకుండా చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు.

## గంగమ్మ తల్లిని దర్శించుకున్న శాప్ చైర్మన్

### కుటుంబసమేతంగా అమ్మవారికి సారె



తిరుపతి (చైతన్యరథం): నగరంలోని శ్రీ తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న గంగమ్మ తల్లి జాతరలో ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడు ఆదివారం ఉదయం కుటుంబసమేతంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సతీ మణితో కలిసి సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అమ్మ వారి దయతో తిరుపతి ప్రజలు సుఖసంతోషాలతో జీవించా లని, తిరుపతికి ఎలాంటి విపత్తులు రాకుండా కాపాడాలని, రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. వారితో పాటు అమ్మవారిని దర్శించుకున్న వారిలో తిరుపతి డిప్యూటీ మేయర్ ఆర్‌సీ మునికృష్ణ, ఏపీ యూఎఫ్‌డీసీ చైర్మన్ వూకా విజయ్‌కుమార్ ఉన్నారు. అనంతరం ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి మహేష్‌యాదవ్‌తో కలిసి భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.



# కొట్టక్కిలో.. 104 ఎకరాల్లో.. ఎంఎస్ఎమ్ఈ పార్కు

## ఇక ఉద్యోగాల జాతర, ఘనంగా శంకుస్థాపన చేసిన ప్రజాప్రతినిధులు

బొబ్బిలి, (చైతన్యరథం): బొబ్బిలి నియోజకవర్గం పరిధిలో గల రామభద్రపురం మండలం కొట్టక్కి గ్రామంలో 104 ఎకరాలలో ఎం ఎస్ ఎమ్ఈ పార్కు కోసం మంత్రి కొండపల్లి శ్రీనివాస్, బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు, ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలని కృత నిశ్చయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుదలతో ఉన్నారని మంత్రి శ్రీనివాస్ అన్నారు. మొదటి దశలో 50 పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు, విజయనగరం జిల్లాలో శృంగవరపుకోట, గజపతినగరం, బొబ్బిలి, నెల్లిమర్ల నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. అనంతరం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈ ఎస్ ఎమ్ఈ లు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు, ఇవి స్థానిక ఉపాధి అవకాశాలను సృష్టించడంతో పాటు, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఆర్థిక అసమానతలను తగ్గిస్తాయని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఉత్పాదకత సాధించే ఈ పరిశ్రమలు యువతకు ఉద్యోగాలు, మహిళలకు ఆర్థిక స్వావలంబన సమాజంలో సమతుల్య అభివృద్ధిని అందిస్తాయనీ, వలసలు వెళ్లే రోజులు నుండి మన జిల్లాలకి ప్రజలు వలసలు వచ్చే రోజులు వస్తాయని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు భరోసా కల్పించారు, ప్రత్యేకంగా ఈ ఎస్ ఎమ్ఈ పార్కుల ఉత్పత్తులుకి ఉపయోగకరంగా మార్కెటింగ్, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ?బుడా చైర్మన్ తెంటు లక్ష్మ నాయుడు, బొబ్బిలి జనసేన నియోజకవర్గ ఇన్ ఛార్జ్ గిరడ అప్పలస్వామి, బొబ్బిలి నియోజకవర్గం బీజేపీ ఇన్ ఛార్జ్ మరిశర్ల రామారావు, జనసేన పార్టీ నాయకులు బాబు పాలూరి , రామభద్రపురం జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతి ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి చింతల రామకృష్ణ, విజయనగరం జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, రామభద్రపురం టీడీపీ మండల అధ్యక్షుడు కరణం విజయభాస్కర్, కనిమెరక శంకర్రావు, సర్పంచ్ అప్పికొండ అనురాధ, ముల్లు రాంబాబు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.













# నిరాడంబరంగా డాక్టర్ గొట్టిపాటి పుట్టినరోజు వేడుకలు



దర్శి, (చైతన్యరథం): దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పుట్టిన రోజు వేడుకలు ఆదివారం నిరాడంబరంగా జరిగాయి. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ తనపై అభిమానంతో తరలివచ్చిన కుటుంబ సభ్యులు పెద్దలకు టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానుల అభిమానాన్ని తానెప్పటికీ మర్చిపోలేనన్నారు. తెలుగుదేశం కుటుంబ సభ్యులు అందరికీ పాదాభి వందనం చేస్తున్నాను అని అన్నారు. తన ప్రయాణం దర్శి ప్రజానీకంతో ఏడాది పూర్తయిదని వెల్లడించారు. ఏడాదిలో మనం ఏం చేశాం, నన్ను మీరు ఎందుకు మీ కుటుంబ సభ్యురాలిగా చూస్తున్నారని చెప్పడానికి వచ్చాను. తనను ఎన్నికలకు ముందు స్థానికేతరురాలినని అని ప్రచారం చేశారన్నారు. స్థానికులమని మిమ్మలను భ్రమల్లో పెట్టి కుల మతాలు రెచ్చగొట్టి సాంకేతికంగా స్వల్ప తేడాతో గెలుపు చూపించుకున్నారన్నారు. అయితే కొన్ని గ్రామాలలో కులాలు రెచ్చగొట్టి నన్ను ఎన్నికల బూత్ ల వద్ద నన్ను అడ్డుకున్నారు. ఇప్పుడు అదే గ్రామాలలో ప్రజలు చెబుతున్నారు మేము తప్పు చేశాం, మేము ఓడిపోయాం, మిమ్మల్ని ఓడించాం, అభివృద్ధిని అడ్డుకున్నాం అని. మిమ్మల్ని అడ్డుకోవడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడం అన్న విషయం మాకు ఈ ఏడాది ప్రయాణంలో అర్థమవుతుంది అని కొందరు ప్రజల్లో పశ్చాత్తాపం చూస్తున్నానన్నారు. ఇక్కడ గెలిచామని చెప్పుకునే వైసీపీ నాయకులు కనీసం అసెంబ్లీకి వెళ్ళరు, వారికి ప్రజల సమస్యలు పట్టదు. ప్రజల కోసం, దర్శి అభివృద్ధి కోసం ఏమాత్రం పట్టించుకునేది లేదు ఇప్పటికి వారిది అదే ధోరణి, కులాల మధ్య చిచ్చుపెట్టడం, వర్గాలను రెచ్చగొట్టడం, ఎక్కడ వివాదాలు ఉంటే అక్కడికి వెళ్లి రాజకీయ చిచ్చు పెట్టడం తప్ప అభివృద్ధి వైపు వారి చూపే లేదు. మనం అభివృద్ధి కోసం పడుతున్న తపన చూసి ఓర్వలేక పోతున్నారు. నేను అదే చెప్తున్నాను, నేను ఓడిపోలేదు నాకు ఓటు వేయని ప్రజలే ఓడిపోయారు. దరిశి అభివృద్ధిలో కొంచెం వెనక పడడానికి నా ఓటమి కారణమైంది. సాంకేతికంగా ఓడినా ప్రజల హృదయాలలో గెలిచాను. కొందరు కుట్రలు చేశారు, దాడులకు తెగపడ్డారు. అందుకే సాంకేతికంగా నేను ఓడిపోయానని ప్రజలకు అర్థమైందన్నారు. రాష్ట్రమంతా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజలకు చేస్తున్న మేలు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఏకపక్షంగా కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాలలో విజయం సాధించి ప్రజా ప్రభుత్వంగా విరాజిల్లుతుంది. ఈ కూటమి సునామీలో చైతన్యవంతమైన దరిశి ఓటర్లు తప్పటడుగు వేయడం, అందరి కుట్రల్లో బలి కావడం చాలా బాధాకరం. అయినా నేను వెనకడుగు వేయను, నేను దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తా. ఈ ఏడాది నా ప్రయాణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్ళగలుగుతున్నాను. వారంలో ఐదు రోజులు దరిశిలో ప్రజలతో ఉంటున్నానన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నానన్నారు. దర్శి ప్రజలే ప్రాణంగా పనిచేస్తున్నానన్నారు. నా ప్రాణం నా ప్రయాణం దర్శి ప్రాంత ప్రజల తోనే. నిరంతరం అధికారులతో, ప్రజాప్రతినిధులతో ప్రభుత్వం ద్వారా దర్శిని ఎలా అభివృద్ధి చేయాలని పరితపిస్తున్నాను. ఈ 11 నెలల కూటమి పాలనలో దర్శిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి అడుగులు ముందుకు వేయగలుగుతున్నామన్నారు. ప్రజల విరాళాలతో వైసీపీ నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్న టీటీడీ కళ్యాణ మండపాన్ని పనులు ప్రారంభించుకున్నామన్నారు. త్వరలో అన్నా క్యాంటీన్ నిర్మాణం ప్రారంభమవుతుందన్నారు. ఇందుకు 60 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. 15 కోట్లతో గ్రామాలలో రోడ్లు, డ్రైయిన్ లు వంటి అభివృద్ధి పనులు చేపట్టాం. ఐదు కోట్లతో ప్రధాన రహదారి నిర్మాణాలు మరమ్మత్తులు చేపట్టాం. 6.30 కోట్ల రూపాయలతో గురుకుల పాఠశాల భవనాలు నిర్మించుకుంటున్నాం. ఇప్పటికే లోకేష్ గారిని కోరడం జరిగింది, డిగ్రీ కళాశాల భవనాలకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, త్వరలో ఆ నిధులు కూడా మంజూరు అవుతున్నాయి. ఉచిత మెగా మెడికల్ క్యాంపు, కంటి వైద్య శిబిరాలు, జాబ్ మేళాలు, ఇలా ప్రజలకు మంచి చేయాలన్న తలంపుతో అటు సంక్షేమం ఇటు అభివృద్ధితోపాటు సేవా కార్యక్రమాలకు ముందుండి పనిచేస్తున్నామన్నారు. అదేవిధంగా దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ తిరిగి మన ప్రభుత్వంలో ముందుకు తీసుకువెళ్లబోతున్నాం. దర్శిలో ఉన్న మినీ స్టేడియం నిర్మాణం, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, నగరపాలక పంచాయతీకి శాశ్వత భవన నిర్మాణం, రోడ్ లు, డ్రైయిన్ లు వంటి పలు మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తున్నాం. దొనకొండ ప్రాంతాన్ని కరువులేని ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తున్నాను. దొనకొండ విమానాశ్రయ ప్రాంతాన్ని పారిశ్రామిక ప్రాంతంగా మార్చి ఉపాధి అవకాశాలకు కృషి చేస్తున్నాను. ఇప్పటికే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కలిశామన్నారు. ఆయన కూడా అందుకు సానుకూలంగా స్పందించారన్నారు. అదేవిధంగా దర్శి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల లో వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నాను. అంతేకాక దొనకొండలో సోలార్ పార్కుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఒక మంచి పరిణామంగా చెప్తున్నాను. బాబాయి గొట్టిపాటి రవికుమార్‌కు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. అండగా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి గారు ఇలా అనేకమంది పెద్దలు నా వెంట ఉండి నడిపిస్తున్నారు. నేను ఒక్కటే చెప్తున్నాను, నాది అభివృద్ధి మంత్రం నేను దర్శిని అభివృద్ధి ప్రాంతంగా మార్చడమే నా లక్ష్యం. కుల మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా రాబోయే 25 ఏళ్ళు దర్శి ప్రజలతో ఉంటాను. అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే దేశంలో యుద్ధ వాతావరణం కనిపిస్తుంది. పాకిస్తాన్ కవ్విస్తుంది ఈ సమయంలో మనం భారతదేశానికి అండగా నిలబడాలి ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకునే చర్యలను మనం గౌరవించి ముందుకు వెళ్లాలన్నారు. దేశం కోసం మనమందరం అని భారత్ మాతాకీ జై అంటూ నినదించాలి. వందేమాతరం అంటూ ప్రతి ఒక్కరూ నడుంబిగించాలి. కేంద్ర పీఎం నిధికి చేతనైన వరకు ఈ యుద్ధ సమయంలో వితరణ ఇస్తే బాగుంటుందన్నారు. తన వంతుగా ఒక లక్ష రూపాయలు పీఎం సహాయనిధికి పంపేందుకు సిద్ధమయ్యాను. ఈ కార్యక్రమం దర్శి మార్కెట్ యాడ్ చైర్మన్ దారం నాగవేణి – సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుపుశెట్టి పిచ్చయ్య, లో నియోజకవర్గం లోని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు దొనకొండ, కురిచేడు, ముడ్లమూరు, తాళ్లూరు, దర్శి పట్టణ అధ్యక్షులు, నాగులపాటి శివకోటేశ్వరరావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, వాసు, చిన్నా బీజేపి నాయకులు మండపాకుల శ్రీను, తిండి నారాయణ రెడ్డి, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, మాదాసు వెంకట శేషయ్య, కూటా ల ప్రసాద్, తోట రామారావు, వివిధ హోదాల్లో ఉన్న టీడీపీసీనియర్ నాయకులు, టీడీపీ జనసేన, బీజేపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వీరజవాన్ మురళీ నాయక్‌కు ఘన నివాళులు



నెల్లూరు, (చైతన్యరథం): మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన మురళి నాయక్ త్యాగాన్ని దేశమంతా గుర్తు పెట్టుకుంటుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని విపిఆర్ నివాసరంలో వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. జమ్ము కశ్మీర్ సరిహద్దుల్లో శత్రు మూకలతో పోరాడి వీర మరణం పొందిన మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని వారు కొద్దిసేపు మౌనం పాటించారు. జోహార్ మురళీ నాయక్, అమర్‌రహే మురళీ నాయక్ అంటూ నినాదాలు చేశారు. ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, ముంగర గోపాల్, యాకసిరి వెంటకరమణమ్మ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.







అనంతపురము, (చైతన్యరథం): పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడి వీరమరణం పొందిన పెనుగొండ నియోజకవర్గం గోరంట్ల మండలంకల్లి తండాకు చెందిన మురళి నాయక్ మృతికి సంఘీభావంగా అనంతపురం జల్లా కేంద్రంలో నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బీకే పార్థసారధి అనంతపురం శాసనసభ్యుడు, దగ్గుబాటి ప్రసాద్, కూటమి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.





# కళాజగతిలో చెరగని ముద్ర విజయనగరం

చీపురుపల్లి, (చైతన్యరథం): చీపురుపల్లి నియోజకవర్గం, గరివిడి టౌన్, శ్రీరామ్ నగర్, శ్రీరామ్ హై స్కూల్‌లో స్వర్గీయ గరివిడి కళాకారుల స్మారక వేదిక - 2025 వద్ద గరివిడి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటిక పోటీలు ప్రారంభ' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ, అంతరించి పోతున్న నాటిక కళలను మళ్ళీ పూర్వ వైభవం తీసుకురావటానికి చేస్తున్న గొప్ప ప్రయత్నానికి ఈ వేదిక నాంది పలుకుతుందని తెలిపారు, గరివిడి లక్ష్మి బుర్రకథలు ఇప్పటికీ మనసులో ముద్రను వేశాయన్నారు. విజయనగరం కళలకు పుట్టినిల్లు అందులో గరివిడి సామాజిక, పౌరాణిక నాటకాలకు ప్రసిద్ధి అని కొనియాడారు.

## ఆహ్వాన నాటికోత్సవాల్లో ఎంపీ కలిశెట్టి రూ. లక్ష ప్రోత్సాహకం ప్రకటన

జిల్లా కళలు రంగం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రతీ ఏడాది జరిగే ఈ కార్యక్రమానికి వ్యక్తిగతంగా తనవంతుగా ఒక లక్ష రూపాయలు అందిస్తానని మాటిచ్చారు, ఎంపీ కళలను, కళాకారులను చాలా అభిమానిస్తుంటారని సినిమాలు ద్వారా ఎన్నో మంచి విషయాలును, ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకున్నారని తెలియజేస్తూ, జిల్లా నుండి చిత్ర పరిశ్రమలో ఎంతో మంది మంచి కళారులుగా ఎదిగి ఉన్నత స్థానములో ఉండి జిల్లాకు మంచి గుర్తింపు తీసుకొని వొచ్చారని, గరివిడి కళాకారుల అభివృద్ధికి, ఈ కల్చరల్ అసోసియేషన్ సభ్యులుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని,ఈ జిల్లా కళారంగం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు, నాటక రంగ ప్రముఖులుకు, చిత్ర రంగ ప్రముఖులుకు దుస్సాలువలతో, ఘన సత్కారాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాతృమూర్తులు అందరికీ మాతృ మూర్తి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు. ఈ కార్యక్రమంలో కల్చరల్ అసోసియేషన్ సభ్యులు,చిత్ర రంగ ప్రముఖులు, నాటక రంగ ప్రముఖ కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.





# హలో అంటే చాలు అందుబాటులోకి సేవలు

**15 నుంచి వాట్సప్ గవర్నన్స్ ద్వారా రేషన్ దరఖాస్తుల స్వీకరణ, మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**



అమరావతి, (చైతన్యరథం): కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించి మొత్తం ఆరు రకాల సేవలు అందుబజాటులోకి వచ్చాయని రాష్ట్ర ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ సేవలను ఇప్పటివరకు 72,519 మంది వినియోగించుకున్నారని, మే 15 నుంచి వాట్సాప్ గవర్నెన్స్ (95523 00009 నంబర్‌కు హల్లో అని పంపి) ఇంటి నుంచే ఈ సేవలు పొందవచ్చని రాష్ట్ర ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా పౌర సరఫరా శాఖ మంత్రి తెనాలి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుంచి నూతన రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించడం కార్డులను సరెండర్ చేయడం తదితర ఆరు రకాల సేవలు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. దీని కోసం దగ్గర్లోని గ్రామ, వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించ బడిందని, ఈనెల 15 నుంచి వాట్సాప్ గవర్నెన్సు ద్వారా కూడా ఈ సేవలను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. జూన్ నెలలో స్మార్టు కార్డుల రూపంలో నూతన రైస్ కార్డులను ఉచితంగా అందరికీ అందిస్తామన్నారు. 2024 ఎన్నికల నేపథ్యంలో నూతన కార్డుల జారీని నిలిపివేయాల్సినదిగా భారత ఎన్నికల సంఘం గత ఏడాది మార్చిలో ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. తదుపరి ఈకేవైసీ తప్పని సరిగా నమోదు చేయాలని సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు నూతన కార్డుల జారీకి అవకాశం లేకుండా పోయిందన్నారు. ఇకెవైసి ప్రక్రియ వల్ల నూతన రైస్ కార్డుల జారీ ఆలస్యం అయిందని, అయితే ఇప్పటి వరకు 95 శాతం మేర ఇకెవైసి ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో నూతన రైస్ కార్డుల జారీకి అవకాశం కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 1,46,21,223 రైస్ కార్డులు ఉన్నాయని, ఈ కార్డుల ద్వారా దాదాపు 4,24,59,028 మంది తమ పేర్లను నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. 5 సంవత్సరాల లోపు పిల్లలకు మరియు 80 సంవత్సరాలు పైబడిన వారికి ఇకెవైసి చేయాల్సిన అవసరం లేదనే వెసులుబాటు కల్పించడం తో దాదాపు 6,45,765 మందికి ఈకేవైసీ రగలేదన్నారు. ఈనెల 8వ తేదీ నుంచి గ్రామ సచివాలయం, వార్డు సచివాలయం నుంచి కొత్త రైస్ కార్డు నమోదుతో పాటు ఆరు సేవలను అందిస్తున్నామన్నారు. మే 15 నుంచి ఇంటి నుంచే వాట్సప్ గవర్నన్స్ ద్వారా సేవలను పొందవచ్చు అన్నారు ఇందుకుగాను 9552300009 నెంబర్‌కు హలో అని మెసేజ్ చేసి కొత్త రైస్ కార్డు నమోదుతో పాటు ఆరు సేవలను వినియోగించుకోవచ్చు అన్నారు. సంస్కరణలో భాగంగా ఈ కేవైసీ పూర్తయిన అందరికీ ఉచితంగా కొత్త స్మార్ట్ కార్డు రూపంలో రేషన్ కార్డు అందించబడుతుందన్నారు.... ఒకే కార్డులో కుటుంబ సభ్యుల వివరాలు కూడా ఉంటాయన్నారు.. అదేవిధంగా సింగిల్ గా ఉన్న వారికి కూడా రేషన్ కార్డు పొందవచ్చు అన్నారు..50 సంవత్సరాల పైబడి పెళ్లి కాని వారు భార్యాభర్తల్లో ఒకరు విడిపోయిన వారి, ఒంటరి వారు .... అనాధాశ్రమంలో నివసించే వృద్ధులు కూడా నూతన రైస్ కార్డు నమోదు చేసుకోవచ్చన్నారు. మొట్టమొదటిసారిగా లింగమార్పిడి జరిగిన వారికి ఈ సేవలు అందింపబడతాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పెన్షన్ అందుకుంటున్న కళాకారులకు కొండ ప్రాంతాల్లో నివసించే చెంచులు యానాదులు వంటి 12 కులాలకు చెందిన వారికి ప్రత్యేకంగా ఏఏవై కార్డులను అందిస్తామని, దీని ద్వారా వారికి 35 కిలోల బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు.

# పేదలకు అండగా సీఎం సహాయ నిధి

**రూ.8 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత**

కావలి, (చైతన్యరథం): పట్టణంలోని 26వ వార్డుకి చెందిన షేక్ షకీలా నోటి క్యాన్సర్ బారిన పడి చికిత్స కొరకు ముందస్తు సహాయం కావలసినదిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని అభ్యర్థించారు. కావలి శాసనసభ్యులు సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ. 8 లక్షల ఆర్థిక సహాయం (ఎల్ వోసి) చెక్ రావడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు గుత్తికొండ కిషోర్ బాబు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, గంగినేని వెంకటేశ్వర్లు ఎల్ వో సి చెక్ ను కావలి టీడీపీ కార్యాలయంలో ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. చికిత్స కోసం సహాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కావలి ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు.





ఆపరేషన్ సిందూర్‌లో దేశ రక్షణలో అమరుడైన జవాన్ మురళీ నాయక్ కు సంతాపంగా శ్రీశైలం లోని ఎస్టీ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించిన శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి

# రజినీ... శ్రీకాంత్ రెడ్డితో కలిసి మీరు చేసిన అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమా?

**మాజీ మంత్రి విడదలకు తెలుగుదేశం పార్టీ నేతల సవాల్**



చిలకలూరిపేట, (చైతన్యరథం): ఒక అవినీతిపరుడిని కారులో తిప్పుకుంటూ, విధి నిర్వహణలో భాగంగా అరెస్టు చేయడానికి వెళ్ళిన పోలీసులపై వీరంగం చేసిన మాజీ మంత్రి విడదల రజిని, శ్రీకాంత్ రెడ్డి చేసిన అవినీతిపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని తెలుగుదేశం పార్టీ నేతలు మాజీ మంత్రి ని ప్రశ్నించారు.చర్చకు సిద్ధం అంటే ప్రజా వేదిక ఏర్పాటు చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని, తేదీ, సమయం, ప్రదేశం మీరే నిర్ణయించి చెప్పాలని పార్టీ నేతలు సవాల్ విసిరారు.దొంగ వే బిల్లులు ముద్రించే వారిని ఒక వైపు,దొంగ బియ్యం వ్యాపారం చేసే వారిని మరొకవైపు, కాంట్రాక్టులు, ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి, స్వంత పార్టీ నేతలను మోసగించే వారిని మరొక వైపు కారులో తిప్పుకుంటూ,2 నెలల క్రితం పెట్టిన కేసులో కనబడకుండా తిరుగుతున్న ఒక 420 ని అరెస్టు చేయకుండా అడ్డుకోవడం చట్ట విరుద్ధం అని మంత్రిగా పని చేసిన మీకు తెలియకపోవడం విచారకరం అని నేతలు తెలిపారు. స్వంత మరిదిని అరెస్టు చేసి 15 రోజులు దాటినా స్పందించని మాజీ మంత్రి, శ్రీకాంత్ రెడ్డి అరెస్టుకు ఇంతలా స్పందించడం యావత్తు నియోజకవర్గంలో చర్చనీయాంశమైందని నేతలు తెలిపారు. నాడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ధూళిపాళ్ల నరేంద్ర వంటి నేతలను అక్రమంగా అరెస్టు చేసిన రోజు మీకు అది అన్యాయంగా అనిపించలేదా అని ప్రశ్నించారు. మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారి తనయుడు శరత్ బాబును ఎటువంటి నోటీసులు లేకుండా అరెస్టు చేసి, సుమారు 12 గంటలు ఎక్కడ ఉంచారో కూడా తెలియజేయకుండా విజయవాడలో అన్ని స్టేషన్లకు తిప్పి,పైశాచిక ఆనందం పొందినప్పుడు ఈ చట్టం మీకు గుర్తు రాలేదా? అని నేతలు ప్రశ్నించారు. స్వంత నిధులతో ప్రజలకు మినరల్ వాటర్ ను తక్కువ ధరకు ఇవ్వాలని సంకల్పించి,%చీ=% సుజలను ప్రారంభించడానికి వెళ్ళిన పుల్లారావు గారి పై దళిత అధికారిణిను అడ్డు పెట్టుకుని ఎట్రాసిటీ కేసులు పెట్టినప్పుడు మీకు ఈ చట్టం గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ పిల్లి కోటిని పోలీసులు హింసిస్తున్న సన్నివేశాలను మాజీ మంత్రి ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించినపుడు బడుగు ,బలహీన వర్గాల హక్కుల అణచివేతలు మీకు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. మీరు %ఎ.అ% గారికి సహకరించి సదరు నిందితుడిని అక్కడే అప్పగించి ఉంటే, ఇంత రాద్ధాంతం జరిగి ఉండేదా?. వైసీపీ కార్యకర్తలకు మనో ధైర్యాన్ని ఇవ్వడానికి వస్తున్న నన్ను పేట నియోజకవర్గానికి రాకుండా ప్రత్తిపాటి పుల్లారావు చేస్తున్న కుట్రలో భాగం ఈ చర్యలు అంటున్నావు,2019 లో శాసన సభ్యురాలిగా గెలిచిన మరునాడే గుంటూరుకు మకాం మార్చి పేటను వదలి వేసింది మీరు కదా? అని నేతలు ప్రశ్నించారు.నాలుగు సంవత్సరాలు పదవి వెలగబెడితే, నీ సేవలు ఇక చాలు అని పేట నియోజకవర్గం నుండి నిన్ను గుంటూరు వెస్ట్ కు పంపింది మీ అధిష్టానం కాదా? అని నేతలు ప్రశ్నించారు. మీ పార్టీలో తిరిగి నాడు నీ గెలుపు కోసం అహర్నిశలు కష్టించిన రత్నారెడ్డిని,నాటి ప్రభుత్వ హయాంలో కాంట్రాక్ట్ ఇప్పిస్తానని మోసం చేసిన ఒక డిఫాల్టర్, లాబీయిస్టు కోసం ఇంతలా మీరు పోరాటం చేస్తున్నారు అంటే, అతడి అవినీతిలో మీకూ భాగస్వామ్యం ఉండబట్టే, అంతలా నిన్న పోలీసులపై చెలరేగిపోయారని ప్రజలంతా భావిస్తున్నారని నేతలు తెలిపారు. యడవల్లి దళిత రైతుల భూములను కాజేసి పార్టీ పెద్దలకు పంచి, మీరు మంత్రి పదవి ఎలా సాధించారో అన్న సంగతి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ తెలుసునని నేతలు తెలిపారు. పేదలకు ఇళ్ల స్థలాల కోసం పసుమర్తి రైతుల వద్ద జరిపిన భూమి కొనుగోళ్లలో ముందుగానే వారి వద్ద చెక్కులు తీసుకున్న మీ చరిత్ర పేట ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని తెలిపారు. పదే, పదే నేను మహిళను అని సంబోధిస్తున్న మాజీ మంత్రి విడదల రజినికి ఒక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలి పై మీ సిబ్బంది చేత దాడి చేయించినపుడు , శారదా హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలి మీద వేధింపులు చేసినపుడు, ఎస్టీ వర్గానికి చెందిన మండల విద్యా శాఖాధికారిణి మీద వేధింపులు జరిపినపుడు వారు మీ వంటి మహిళలే అన్న విషయం మీకు గుర్తుకు రాలేదా అని నేతలు ప్రశ్నించారు. మీరు దొంగలను పక్కన తిప్పుకుంటాను అంటే చట్టం చూస్తూ ఊరుకోదని, తప్పుడు పనులు చేసిన వారిని నిత్యం కారుల్లో తిప్పుకుంటూ, ప్రజలను ఏమార్చడానికి తెలుగుదేశం పార్టీ పై నిందలు వేస్తే, చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని, మీరు నాడు చేసిన పాపాలకు తగిన మూల్యం చెల్లించక తప్పదని నేతలు ఉద్ఘాటించారు. పత్రికా సమావేశంలో రాష్ట్ర మహిళా నేతలు శ్రీమతి జరీనా సుల్తానా, మిరియాల రత్న కుమారి, రాష్ట్ర పార్టీ కార్యదర్శి ఇనగంటి జగదీష్, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, కార్యదర్శి మద్దుమాల రవి, యడ్లపాడు మండల అధ్యక్షులు సాయిబాబు, దశరథ రామయ్య, పిల్లి కోటి తదితరులు ఉన్నారు.సమావేశానికి నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్,మురకొండ మల్లిబాబు, అజహరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఓసూరమ్మ దేవాలయానికి ప్రహరీ నిర్మాణం

## దాతలను అభినందించిన స్థానిక ఎమ్మెల్యే సోమిరెడ్డి

సర్వేపల్లి, (చైతన్యరథం): మనుబోలు మండలం గురివిందపూడిలో గ్రామదేవత శ్రీ ఓసూరమ్మ తల్లి దేవస్థానం ప్రహరీ నిర్మాణానికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ముప్పలశెట్టి వెంకటకృష్ణయ్య, ఆడిపూడి కృష్ణారెడ్డి జాపకార్థం రమేష్ బాబు, శ్రీహరిరెడ్డి దాతృత్వంతో ప్రహరీ నిర్మాణం జరుగుతోంది. రూ.14 లక్షల వ్యయంతో ప్రహరీ నిర్మాణం చేపట్టిన దాతలను ప్రత్యేకంగా సోమిరెడ్డి అభినందించారు. మొదట ఓసూరమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ ఓసూరమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, జిల్లా మీడియా ఇన్చార్జి జలదంకి సుధాకర్, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జి దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, 18వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు పెనక శ్రీనివాసులు, టీడీపీ నాయకులు కాకుపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.





# అజీజ్‌కు కోటంరెడ్డి శుభాకాంక్షలు

## పాల్గొన్న పలువురు టీడీపీ నేతలు

నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు, రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, జిల్లా మీడియా ఇన్చార్జి జలదంకి సుధాకర్, రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇంచార్జి దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నూకరాజు మదన్ కుమార్ రెడ్డి, 18వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు పెనక శ్రీనివాసులు,టిడిపి నాయకులు కాకుపల్లి శివ తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

**- 2 కోట్ల 80 లక్షల వ్యయంతో 33/11సబ్‌స్టేషన్ మంజూరు చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ధన్యవాదాలు- పంచేడులో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో బుచ్చి గ్రామీణ ప్రాంత లోఓల్టేజ్ సమస్యలకు పరిష్కారం. - సోలార్ వినియోగంపై దృష్టి సారించండి - ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

కోవూరు, (చైతన్యరథం): అభివృద్ధి అంటే మాటల్లో కాదు చేతల్లో చేసి చూపడమే చంద్రబాబు నాయుడు పరిపాలనా విధానమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. పంచేడు పంచాయతీలోని మినగల్లు వద్ద 2 కోట్ల 80 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న 33/11 సబ్ స్టేషన్ నిర్మాణానికి ఆమె భూమిపూజ చేశారు. మాతృభూమి రక్షణలో వీర మరణం పొందిన మురళీ నాయక్ మృతికి సంతాప సూచకంగా 2 ఆమె నిముషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆమె మదర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ బుచ్చిరెడ్డి పాళెం మండల గ్రామీణ రైతాంగ ప్రయోజనాల కోసం అడిగిన వెంటనే 2 కోట్ల 77 లక్షల వ్యయంతో 33/11సబ్‌స్టేషన్ మంజూరు చేసిన విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ నిర్మాణంతో ఇస్కపాళెం, సాల్మాన్‌పురం, అన్నారెడ్డి పాళెం గ్రామాల పరిధిలో ఓల్టేజితో ట్రాన్స్ ఫార్మర్లు, మోటార్లు కాలిపోయే సమస్య వుండదన్నారు. ఓవర్ లోడ్ కారణంగా లో పవర్ ట్రిప్ సమస్యలు తలెత్తవని పంచేడు ప్రాంతంలో ఇకపై నిరంతర త్రీఫేస్ విద్యుత్ సరఫరా వుంటుందన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోనికి వచ్చాక కోవూరు నియోజకవర్గంలో ఇది రెండవ సబ్ స్టేషన్ నిర్మాణమన్నారు. సోలార్ వినియోగం పై దృష్టి సారించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రైతులకు సూచించారు. 2 కేవీ నుంచి 3 కేవీ సామర్థ్యం గల సోలార్ ప్యానెల్స్ పెట్టుకుంటే రూ. 60,000 నుంచి రూ. 78,000 వరకు సబ్సిడీ వస్తుందన్నారు. ఒకసారి సోలార్ ప్యానెల్స్ పెట్టుకుంటే 20-25 సంవత్సరాల వరకు ఉచితంగా విద్యుత్ పొందవచ్చన్నారు. సోలార్ ప్యానెల్స్ ద్వారా మన అవసరాలకన్నా ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే, దాన్ని ప్రభుత్వానికి అమ్ముకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి జెన్కో డిఇ రమేష్ చౌదరి, మినగల్లు సర్పంచ్ పూజిత, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టీడీపీ నాయకులు బత్తల హరికృష్ణ, ఏటూరి శివ రామకృష్ణా రెడ్డి, టంగుటూరి మల్లారెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# శుభకార్యక్రమాల్లో ఎమ్మెల్యే కందుల బిజీబిజీ

మార్కాపురం, (చైతన్యరథం): శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి మార్కాపురం నియోజకవర్గంలోని పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తర్లుపాడు మండలంలోని మిర్జా పేట గ్రామంలో గొలమారి వారి వివాహ మహోత్సవం సందర్భంగా వధువును ఆశీర్వదించారు. తర్లుపాడు మండలంలోని సురేపల్లి గ్రామంలో పానేం వారి వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. మార్కాపురం పట్టణంలోని చెన్నారాయనిపల్లిలో ఆడక వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. మార్కాపురం మండలం లోని జమ్మనపల్లి గ్రామంలో చెరుకుపల్లి వారి వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వదు వరులను ఆశీర్వదించారు. మార్కాపురం పట్టణం లో సత్య జ్యువలరీ వారి నిశ్చాయ తాంబూలాకు విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మార్కాపురం పట్టణం లో జూపల్లి వారి వివాహ మహోత్సవం సందర్భంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మనసున్న మారాజు మా లోకేశ్

## సొంతసొమ్ముతో ప్రజలను ఆదుకునే వదాన్యుడు
## ప్రజల సొమ్ముతో సోకులు కసాయి జగన్‌కే చెల్లు
## రాయచోటీ టీడీపీ నేతల వ్యాఖ్య

రాయచోటి, (చైతన్యరథం): రాయచోటి, (చైతన్యరథం): ప్రభుత్వ సొమ్ముతో కుట్టుమిషన్లను కొని పసుపు రంగు వేసి అందిస్తున్నారంటూ నారా లోకేష్‌పై వైస్సార్సీపీ చేసిన వ్యాఖ్యలను ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.నాగేంద్ర నాయుడు తీవ్రంగా ఖండించారు. నారా లోకేష్ తన సొంత డబ్బుతో మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్లు, టైలరింగ్ మెటీరియల్ తన సొంత డబ్బుతోనే పంపిణీ చేసారని తెలియచేసారు. సొంత సొమ్ము కాబట్టే శుభానికి సంకేతమైన పసుపు రంగు మిషన్లు ఇచ్చారు. వైసీపీ లాగా ప్రభుత్వ ధనంతో పార్టీ రంగులు, సొంత పేర్లు పెట్టుకునే నీచ బుద్ధి మా ప్రభుత్వానికి లేదు అని వైసీపీ పై మండిపడ్డారు. వైస్సార్సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఆ సమయంలో నారా లోకేష్, మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకొని, మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించారన్నారు. వీటన్నింటికీ నారా లోకేష్ తన సొంత నిధులు వెచ్చించారన్నారు. కుల, మత అంతరాలు పాటించకుండా తమ కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాదిమందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చి, ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశారన్నారు. మంగళగిరిలో స్త్రీ శక్తి కేంద్రం 2022, జూన్20 ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ కేంద్రం ఇప్పటివరకూ 43 బ్యాచుల్లో 2226 మంది శిక్షణ పూర్తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశారని వివరించారు. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023, ఫిబ్రవరి 1న ప్రారంభమైందన్నారు. అక్కడ 17 బ్యాచుల్లో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా తన సొంత నిధులతో నారా లోకేష్ అందజేశారని వివరించారు. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచుల్లో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ నారా లోకేష్ తన సొంత నిధులతో మిషన్లు పంపిణీ చేశారు. ఇప్పటివరకూ 3508 మందికి శిక్షణ పూర్తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశారు. ఇవన్నీ నారా లోకేష్ గారి జేబులోంచి తీసిన డబ్బులు, నారా లోకేష్ ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే శుభానికి సంకేతమైన తెలుగు దేశం పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు జగన్ పార్టీ రంగులు, జగన్ పేర్లు పెట్టుకోవాలనే యావ తెలుగుదేశం పార్టీకి లేదు అని అన్నారు. ఈ సమావేశంలో తెలుగు రైతు రాష్ట్ర నాయుకులు చింతం వెంకట శివారెడ్డి, రాజంపేట పార్లమెంట్ తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గుడి చెన్నకృష్ణ రెడ్డి, పులుకుంట సర్పంచ్ పార్థసారధి రెడ్డి తదితరులు పాల్గున్నారు.







# ఆద్యంతం ఉద్విగ్న భరితం

### అమర జవాన్‌కు కడసారి వీడ్కోలు, పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

కల్లితండా/పెనుగొండ, (చైతన్యరథం): భారత్-పాకిస్తాన్ యుద్ధంలో ఇటీవల ప్రాణాలు కోల్పోయిన భారత ఆర్మీ జవాన్, సత్యసాయిజిల్లా, కల్లితండా వాసి మురళీనాయక్ పార్థీవదేహానికి మంత్రులు నారా లోకేష్, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సవిత లతో కలిసి మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు నివాళులు అర్పించారు. మురళీనాయక్ పార్థీవదేహం తన స్వస్థలం కల్లితండాకు వచ్చిన సందర్భంగా మంత్రులు నివాలులు అర్పించడానికి వచ్చిన సమయంలో వారికి ఎమ్మెస్ రాజు స్వాగతం పలికి బాధిత కుటుంబం వద్దకు తీసుకెళ్లారు. మురళీనాయక్ పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన మంత్రులు, ఎమ్మెల్యే బాధిత కుటుంబాన్ని ఓదార్చి, వారికి ధైర్యం చెప్పారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో హిందూపురం ఎంపీ బీకే పార్థసారధి, ఉమ్మడి అనంతపురం ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.














# కల్లితాండాలో అమరజవాన్‌కు అఖండ నీరాజనాలు

**అనంతపురము ఎమ్మెల్యే దగ్గుపాటి**

**మురళీ నాయక్ కుటుంబానికి దేశమంతా అండగా ఉంది**

**అమరజవాన్ మురళీ నాయక్‌కు ఘన నివాళి**

అనంతపురము, (చైతన్యరథం): ఇండియా-పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన అగ్నివీర్ విభాగానికి చెందిన జవాన్ మురళీ నాయక్‌కు అనంతపురం



ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఘన నివాళులర్పించారు. ఆదివారం ఆయన మురళీ స్వగ్రామం గోరంట్ల మండలం కల్లితాండాకు వెళ్లారు. అక్కడ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారాలోకేష్ తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మురళీ నాయక్ కు ఘన నివాళర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ చిన్న వయసులోనే మురళీ నాయక్ దేశం కోసం ప్రాణాలర్పించడం గర్వించదగ్గ విషయమన్నారు. అయితే ఆ తల్లిదండ్రులను చూస్తుంటే ఇలాంటి బాధ మరో ఏ సైనికుని కుటుంబానికి రాకూడదన్నారు. పాకిస్తాన్ కుట్రలను ఇప్పటికే భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోందని మరోసారి పహల్గామ్ లాంటి దాడులు జరగకుండా ఎంతో మంది సైనికులు ప్రాణాలు అడ్డుపెట్టి పోరాడుతున్నారన్నారు. ఇలాంటి సైనికులకు మనం అండగా ఉండాల్సిన అవసరం ఉందని దగ్గుపాటి అన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా నిలిచిందని భవిష్యత్ లో కూడా వారికి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తుందన్నారు. మురళీ నాయక్ ఆత్మకు శాంతి కలగాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ఆస్వాదించండి

### వీపీఆర్‌కు గిరిధర్ రెడ్డి ఆహ్వానం, ఇంటికెళ్లి లేఖ అందజేత

నెల్లూరు, (చైతన్యరథం): ఈ నెల 15న నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరగనున్న నేపథ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు



వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మాగుంట లేఔట్‌లోని ఆయన నివాసంలో కలిసి ఈ కార్యక్రమానికి హాజరు కావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఎంపీ లాండ్స్ ద్వారా నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి తన వంతుగా సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. అనంతరం వారు పలు రాజకీయ అంశాలను చర్చించారు.

# మరో మాటే లేదు.. పీవోకే వెనక్కి ఇవ్వాల్సిందే

- ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు
- ఉగ్రవాదుల అప్పగింతపై వారు మాట్లాడితే స్పందిస్తాం
- కుండబద్దలు కొట్టిన ప్రధాని మోదీ

భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పిన కొన్ని గంటల్లో సరిహద్దుల వద్ద నిస్సిగ్గుగా దుశ్చర్యలకు పాల్పడింది పొరుగు దేశం. దీంతో భారత ఆర్మీ కూడా అంతే దీటుగా బదులిచ్చింది. పేరుకు కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా ఇరు దేశాల మధ్య చిచ్చు రగులుతూనే ఉండ టంపై ప్రపంచ దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో మాట్లాడారు. ఈ సంభాషణలో ప్రధాని మోదీ పొరుగు దేశంతో చర్చించాల్సిన ఏకైక విషయం పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) తిరిగి అప్పగించే విషయంపై మాత్రమే అని స్పష్టం చేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. కశ్మీర్ విషయంలో మాకు చాలా స్పష్టమైన వైఖరి ఉంది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) తిరిగి రావడం అనే ఒకే ఒక విషయం మిగిలి ఉంది. మాట్లాడేందుకు ఇంకేమీ లేదు. ఉగ్రవాదులను అప్పగించడం గురించి వారు మాట్లాడితే మనం మాట్లాడుకోవచ్చు. నాకు వేరే ఏ అంశం ఉద్దేశం లేదు" అని ప్రధాని మోదీ అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్‌తో చెప్పినట్లు తెలుస్తోంది. అలాగే ఎవరూ ఈ అంశంపై మాకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని మోదీ తేల్చి చెప్పినట్లు సమాచారం. భార తదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగు తోంది. కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన రెండు



మూడుగంటల్లోనే ఇండియాపై కాల్పులకు తెగబడింది పాక్ సైన్యం. ఆ తర్వాత భారత బలగాలు పాకిస్తాన్‌లోని 26 ప్రాంతాలపై దాడులు చేసి ప్రతీకారం తీర్చుకుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సమా జానికి, దాయాది దేశానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరిహద్దు దాడులను ఇకపై సహించబోమని.. అలాంటి చర్యలకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. దీన్ని బట్టి జాతీయ భద్రత విషయంలో ప్రభుత్వం రాజీ అనే మాటే లేదని చెప్పేలా అడుగులేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే సోమవారం మధ్యాహ్నం భారత్-పాక్ డీజీఎంవోల మధ్య సమావేశం జరగనుంది.

# ఉగ్రవాదుల అంతమే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం

- పాకిస్తాన్‌కు పర్యవసానాలు రుచిచూపించాం
- 40 మంది వరకు పాక్ జవాన్లూ హతమయ్యారు
- మళ్లీ దాడులు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు
- మీడియా సమావేశంలో భారత సైన్యం ప్రకటన




న్యూఢిల్లీ: ఉగ్రవాదులను అంతం చేయడమే లక్ష్యంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టినట్లు భారత సైన్యం ప్రకటించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను గుర్తించి మే 7న దాడులు జరిపామని, 100 మందికి ఉగ్రవాదు లను మట్టు బెట్టామని తెలిపింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టులను ఉగ్రవాదులు పొట్టనపెట్టుకున్నారని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు ఆదివారం నాడు మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, ఎయిర్ మార్షల్ అవదేష్ కుమార్ భార్తి, వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, మేజర్ జనరల్ సందీప్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ మొద టిరోజు డ్రోన్ దాడులపై విరుచుకపడటంతో దాదాపు అన్నింటిని ఇండియన్ ఎయిర్ డిఫెన్స్ అడ్డుకుని కూల్చేసిందని, భారత్ జరిపిన కౌంటర్ అటాక్‌లో లాహోర్‌లోని రాడార్ ఇన్‌స్టలేషన్ ధ్వంసమైందని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు. పాక్ భూతల దాడులను అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకున్నా మన్నారు.

లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి భారత బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో 35 నుంచి 40 మంది పాక్ జవాన్ల హతమైనట్లు చెప్పారు. ఉగ్రవాద స్థావరాలపై భారత్ దాడులతో పాక్ వణికిపోయిందన్నారు. అయితే పోరులే లక్ష్యంగా మనపై పాక్ దాడులు జరిపి తగిన మూల్యం చెల్లించుకుందని చెప్పారు. ఐఏఎఫ్ ఇన్‌స్టలేషన్లను పాక్ టార్గెట్‌గా చేసుకుని దాడులు జరిపిన ట్టు మార్షల్ అవదేశ్ కుమార్ చెప్పారు. అయితే వాటిని మధ్యలోనే అడ్డుకోవడంతో భూ తలంపై ఎలాంటి నష్టం జరగలేదన్నారు. వెస్ట్రన్ ఫ్రంట్ వెంబడి ఎయిర్‌బేస్‌లు, కమాండ్ సెంటర్లపై దాడులను పూర్తి సమన్వయంతో తిప్పికొ ట్టామని, ఎలాంటి దాడులనైనా తీవ్రంగా ప్రతిఘటిస్తామనే స్పష్టమైన సందేశాన్ని ఇచ్చామని మార్షల్ భార్తి చెప్పారు.

# తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

### ఇంజనీరింగ్‌లో తొలి మూడుస్థానాలు ఏపీకే

హైదరాబాద్: తెలంగాణ ఎప్‌సెట్ (EAPCET) 2025 ఫలితాలు ఆదివారం ఉదయం 11 గంటలకు విడుదల అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫలితాలను విడుదల చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ మేరకు ఫలితాలను విడుదల చేశారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను కూడా వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించిన విషయం తెలిసిందే. మొత్తంగా దాదాపు 3 లక్షల మంది విద్యార్థులు ఎప్‌సెట్‌కు హాజరయ్యారు. ఇంజినీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకులూ బాలురకే వచ్చాయి. మొదటి మూడు ర్యాంకులూ ఏపీకి చెందిన విద్యార్థులకు దక్కాయి. పార్వతీపు రం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్చంద్రకు మొదటి ర్యాంకు, నంద్యాల జిల్లా కోనాపురం వాసి ఉడగండ్ల రామ్చరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన హేమసాయి సూర్యకార్తీక్‌కు మూడో ర్యాంకు వచ్చాయి. అగ్రికల్చర్-ఫార్మాలో అగ్రికల్చర్-ఫార్మా ఫలితాల్లో మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డికి మొదటి ర్యాంకు వచ్చింది. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్య (కరీంనగర్)కు రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన అక్షిత్‌కు మూడో ర్యాంకు లభించాయి. టీజీ ఈఏపీసెట్ ఫలితాలతో పాటు తెలంగాణ ఈఏపీసెట్ కౌన్సిలింగ్ తేదీలను కూడా ప్రకటించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులు ఫలితాలు చెక్ చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ https:// eapcet.tgche.ac.in చూడొచ్చు.

# నేడు భారత్-పాక్ మధ్య హాట్‌లైన్ చర్చలు

### కాల్పుల విరమణ ఒప్పందంపైనే..



న్యూఢిల్లీ: భారత్, పాకిస్థాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఇరు దేశాలు సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో రెండు దేశాల డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేష న్లు పాల్గొననున్నారు. కాల్పుల విరమణ కొనసాగింపుతో పాటు ఉద్రిక్త వాతావరణం తగ్గించడం వంటి కీలక అంశాలు ఈ చర్చలలో ప్రస్తావనకు రానున్నాయి. శనివారం అంటే మే 10వ తేదీ సాయంత్రం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. భారత సైన్యం సమాధానం కారణంగా పాకిస్తాన్ ఎట్టకేలకు వెనక్కి తగ్గింది. చివరకు అమెరికాను రాయబారం కోసం వేడుకోగా, ట్రంప్ చర్చలతో భార తదేశం కాల్పుల విరమణకు అంగీకరించింది. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ.. పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) ఈ రోజు మధ్యాహ్నం 15:35 గంటలకు భారత డీజీఎంవోకు ఫోన్ చేశారు. ఈ రోజు సాయంత్రం 5.00 గంటల నుంచి నుంచి భూమి, వాయు, సముద్రంపై కాల్పులతో పాటు సైనిక చర్యలను ఇరుపక్షాలు నిలిపి వేయాలని ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ఒప్పందాన్ని అమలు చేయాలని ఈ రోజు రెండు పార్టీలకు ఆదేశాలు అందాయన్నారు. ఈ క్రమంలో డైరెక్టర్ జనరల్ మిలిటరీ ఆపరేషన్స్ మే 12న మధ్యాహ్నం 12 గంటలకు మళ్లీ చర్చించనున్నట్లు వెల్లడించారు. అయితే ఈ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే పాక్ మరోసారి భారత్‌పై కవ్వింపు చర్యలకు పాల్పడింది. దీంతో ఇరు దేశాల మధ్య కుది రిన కాల్పుల ఒప్పందాన్ని పాకిస్థాన్ మళ్లీ ఉల్లంఘించినట్లు అయింది. ఈ అంశం సైతం సోమవారం చర్చల్లో కీలక అంశంగా మారే అవకాశముందని తెలుస్తోంది. ఈ హాట్ లైన్ చర్చల కోసం ఇరు దేశాలు రంగం సిద్ధం చేస్తున్నాయి.

# ఆర్మీ కమాండర్లకు ఫుల్ పవర్

న్యూఢిల్లీ: భారత్‌తో కాల్పుల విరమణకు అంగీకరించిన కొద్ది గంటల్లోనూ పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని తుంగలోకి తొక్కడాన్ని ఇండియన్ ఆర్మీ సీరియస్‌గా తీసుకుంది. ఇరు దేశాల డీజీఎంఓల మధ్య కుదిరిన ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘిస్తే కౌంటర్ చర్యలు తప్పవని హెచ్చరిక సందేశాలిచ్చింది. పాక్ ఉల్లంఘనలకు పాల్పడితే కౌంటర్ ఆటాక్ ఇచ్చేందుకు వెస్ట్రన్ బోర్డర్స్‌లోని ఆర్మీ కమాండర్లకు భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పూర్తి అధికారాలు ఇచ్చారు. పాక్ కాల్పుల విరమణను ఉల్లంఘించడంపై ఆర్మీ కమాండర్లతో ద్వివేది సమావేశమై ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.

# భారత సైన్యం రావల్పిండిలోనూ గర్జించింది

- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్ ప్రారంభం



న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు గట్టి జవాబిచ్చామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. భారత సాయుధ బలగాల సత్తా సరిహద్దులకే పరిమి తం కాలేదని, పాక్ సైని ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోని గర్జించిందని చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్‌ను వర్చువల్ తరహాలో రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియన్ ఆర్మీ ఎంతో ధైర్యసాహసాలను ప్రదర్శించడంతో పాటు నిగ్రహం పాటిం చిందని, పాకిస్తాన్‌లో పలు మిలటరీ పొజిషన్లపై భీకరదాడి చేసి గట్టి సమాధానం ఇచ్చిందని చెప్పారు. ఆపరేషన్ సింధూర్ కేవలం మిలట్రీ చర్య మాత్రమే కాదని, భారతదేశ రాజ కీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్ప శక్తికి చిహ్నమని రాజ్‌నాథ్ అన్నారు. ఉగ్రవా దంపై పోరులో భారత్ సత్తా ఏమిటో చూపించామని, ఉగ్రవాదులు, వారి మాస్టర్లు సరిహద్దులు వెంబడి ఉన్నా వెంటాడి వేటాడతామని నిరూపించామని చెప్పారు. పహ ల్గాం బాధితులకు న్యాయం చేకూరిందని చెప్పారు. భారత్ ఎక్కడా ప్రజలను టార్గెట్ చేయలేదని, పాక్ మాత్రం భారత ప్రజలు, గురుద్వారాలు, ఆలయా లను లక్ష్యంగా చేసుకుని దాడి చేసిందని విమర్శించారు. పాక్ దాడులను మన సైన్యం దీటుగా తిప్పికొట్టిందని చెప్పారు. ఇది నయాభారత్..ఉగ్రవాదాన్ని ఎంతమాత్రం సహించ బోమని ఆపరేషన్ సిందూర్‌తో చాటిచెప్పామని అన్నారు. ప్రత్యేక కారణాల వల్ల ఈరోజు తాను లక్నో రాలేకపోయానని, పోఖ్రాన్ అణు పరీక్షలు చేసిన రోజునే లక్నో యూనిట్ ప్రారంభం కావడం గొప్పగా ఉందని చెప్పారు.

### బ్రహ్మోస్ శక్తి గురించి పాక్‌ను అడిగి తెలుసుకోండి

కాగా లక్నోలో బ్రహ్మోస్ ఉత్పత్తి యూనిట్ ప్రారంభోత్సవంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ బ్రహ్మోస్ క్షిపణి ప్రయోగించిందని వెల్లడించారు. ఆ సమయంలో ఆ క్షిపణులకున్న శక్తి ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు. దాని ప్రభావం తెలియని వారుంటే పాక్‌ను అడిగి తెలుసుకోవాలని వ్యాఖ్యానించారు.

# ముక్కోణపు సిరీస్‌లో టీమిండియా ఘనవిజయం

## శ్రీలంక చిత్తు చేసిన భారత్ మహిళలు - 97 పరుగుల తేడాతో గెలుపు



ముక్కోణపు సిరీస్ ఫైనల్ మ్యాచ్‌లో శ్రీలంకను 97 పరుగుల తేడాతో ఓడించి టీమిండియా ఘనవిజయం సాధించింది. కొలంబోలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా.. స్మృతి మంధాన సెంచరీతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా శ్రీలంక జట్టు 48.2 ఓవర్లలో 245 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. శ్రీలంక బ్యాటర్లలో కెప్టెన్ చమరి ఆటపట్టు 51 పరుగులతో అత్యధిక ఇన్నింగ్స్ ఆడింది. భారత్ తరపున స్నేహ్ రాణా 4 వికెట్లు, అమన్‌జోత్ కౌర్ 3 వికెట్లు పడగొట్టారు. ఈ సిరీస్‌లో మూడో జట్టు దక్షిణాఫ్రికా ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది.

**మొదటి ఇన్నింగ్స్ ఇలా..**

టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 342 పరుగులు చేసింది. ప్రతీకా రావల్ రూపంలో టీమిండియాకు తొలి ఎదురుదెబ్బ తగిలింది. ప్రతీకా రావల్ 49 బంతుల్లో రెండు ఫోర్లతో 30 పరుగులు చేసి ఔట్ అయింది. స్మృతి మంధానతో కలిసి తొలి వికెట్‌కు రావల్ 89 బంతుల్లో 70 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. ఆ తర్వాత స్మృతి మంధాన, హర్లీన్ డియోల్ రెండో వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇంతలో మంధాన తన వన్డే కెరీర్‌లో 11వ సెంచరీని పూర్తి చేసుకుంది. ఆమె 101 బంతుల్లో 15 ఫోర్లు, రెండు సిక్సర్లతో 116 పరుగులు చేసింది. కాగా, హర్లీన్ డియోల్ 56 బంతుల్లో నాలుగు ఫోర్ల సహాయంతో 47 పరుగులు చేయగలిగింది. దీని తర్వాత, హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్ మధ్య 48 పరుగుల భాగస్వామ్యం ఉంది. హర్మన్‌ప్రీత్ 30 బంతుల్లో నాలుగు ఫోర్లు, ఒక సిక్సర్‌తో 41 పరుగులు చేయగా, జెమీమా 29 బంతుల్లో నాలుగు ఫోర్లతో 44 పరుగులు చేసింది. రిచా ఘోష్ ఎనిమిది పరుగులు చేసి అవుట్ కాగా, అమన్‌జోత్ కౌర్ 18 పరుగులు చేసి అవుట్ అయింది. దీప్తి శర్మ 20 పరుగులు చేసి నాటౌట్‌గా తిరిగి వచ్చింది. క్రాంతి గౌడ్ ఖాతా తెరవకుండానే నాటౌట్‌గా తిరిగి వచ్చింది. శ్రీలంకకు చెందిన మల్కీ మదార, సుగందిక కుమారి, దేవ్మీ విహంగ చెరో రెండు వికెట్లు తీశారు. ఇనోకా రణవీర ఒక వికెట్ పడగొట్టింది.

**సెకండ్ ఇన్నింగ్స్**

లక్ష్య ఛేదనలో శ్రీలంక జట్టు ప్రారంభంలోనే నిరాశకు గురైంది. అమన్‌జోత్ కౌర్ తొలి ఓవర్‌లోనే హాసిని పెరీరాను బౌల్డ్ చేసింది. హాసిని పెరీరా కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది. అయితే అనంతరం శ్రీలంక కాస్త కోలుకున్నట్లు కనిపించింది.విష్మి గుణరత్నే, చమరి ఆటపట్టు ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 68 పరుగులు జోడించారు. అమన్‌జోత్ తన బౌలింగ్‌తో విధ్వంసం సృష్టించింది.

ఇద్దరు బ్యాటర్లను అవుట్ చేసింది. విష్మి గుణరత్నే 36 పరుగులు చేసి ఔట్ కాగా, చమరి ఆటపట్టు 51 పరుగులు చేసి ఔట్ అయింది. వీరితో పాటు నీలక్షిక సిల్వా 48, హర్షిత సమరవిక్రమ 26, దేవ్మీ విహంగా 4 పరుగులు చేశారు. అనంతరం క్రీజులోకి వచ్చిన అనుష్క సంజీవని 28 పరుగులు చేసి ఔట్ అయింది. పియుమి బడాల్గే 9, సుగంధికా కుమారి 27 పరుగులు చేశారు. శ్రీలంక జట్టు 48.2 ఓవర్లలో 245 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో స్నేహ్ రాణా 4 వికెట్లు, అమన్‌జోత్ కౌర్ 3 వికెట్లు, శ్రీచరణి ఒక వికెట్ పడగొట్టారు.

**స్మృతి మంధాన ఖాతాలో మరో రికార్డు**


ముక్కోణపు సిరీస్ ఫైనల్‌లో భారత మహిళా క్రికెట్ స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన సెంచరీ సాధించింది. స్మృతి మంధాన 92 బంతుల్లో ఈ సెంచరీని పూర్తి చేసింది. ఆ సమయంలో స్మృతి బ్యాట్ నుంచి 12 ఫోర్లు, 2 సిక్సర్లు వచ్చాయి. ఇది స్మృతి మంధానకు వన్డే కెరీర్‌లో 11వ సెంచరీ కావడం గమనార్హం. స్మృతి మంధాన 101 బంతుల్లో 116 పరుగులు చేసి ఔట్ అయింది. అనంతరం డుమీ విహంగ బౌలింగ్‌లో హర్షిత మాధవికి క్యాచ్ ఇచ్చి ఔట్ అయింది. మహిళల వన్డే క్రికెట్ లో అత్యధిక సెంచరీలు చేసిన మూడో క్రీడాకారిణిగా స్మృతి మంధాన నిలిచింది. స్మృతి కంటే ముందు న్యూజిలాండ్ కు చెందిన సుజీ బేట్స్, ఆస్ట్రేలియాకు చెందిన మెగ్ లానింగ్ ఉన్నారు. మెగ్ లానింగ్ 15 సెంచరీలు సాధించగా.. సుజీ బేట్స్ 13 సెంచరీలు సాధించారు.







## ఐపీఎల్ 2025..
## మే 13కి అన్ని జట్లు రెడ్డిగా ఉండాలి: బీసీసీఐ



భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో యుద్ధం ఆగిపోయింది. ఈ క్రమంలో ఐపీఎల్ 2025ను పునఃప్రారంభించే దిశగా బీసీసీఐ ప్రయత్నాలను ప్రారంభించింది. పంజాబ్ కింగ్స్‌మినహా అన్ని ఐపీఎల్ జట్లు రేపటికి వారి వారి వేదికలకు చేరుకోవాలని బీసీసీఐ ఆదివారం ఫ్రాంచైజీలకు సూచించింది. కొత్త షెడ్యూల్‌ను రూపొందించి త్వరలో ఐపీఎల్‌ను తిరిగి ప్రారంభించాలని యోచిస్తున్నట్లు బోర్డు ఫ్రాంచైజీలకు మౌఖికంగా తెలియజేసినట్లు సమాచారం. ఫ్రాంచైజీలు తమ విదేశీ ఆటగాళ్లకు ప్రయాణ ప్రణాళికల గురించి కూడా తెలియజేయాలని బీసీసీఐ కోరింది.

**బీసీసీఐ ప్లాన్ ఇదే..**

మంగళవారం వరకు అన్ని జట్ల ఆటగాళ్లు అందుబాటులోకి వస్తే ముందుగా నిర్ణయించిన ప్రకారం మే 25నే ఐపీఎల్ 2025ను ముగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం. మిగిలిన 12 లీగ్ మ్యాచ్ లను డబుల్ హెడర్లతో ముగించాలని బోర్డు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం ఐపీఎల్ వాయిదా పడిన వెంటనే చాలా మంది విదేశీ ఆటగాళ్లు, సహాయక సిబ్బంది అదే రోజు సాయంత్రం తమ ఇళ్లకు బయలుదేరారు. కానీ ఇప్పుడు ఫ్రాంచైజీలు తిరిగి రప్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నాయి. ఐపీఎల్‌ను షెడ్యూల్ చేసిన తేదీకి అంటే మే 25 వరకు పూర్తి చేయాలనుకుంటున్నందున.. మంగళవారం నాటికి రిపోర్ట్ చేయాలని బీసీసీఐ ఫ్రాంచైజీలను కోరినట్లు తెలుస్తోంది.

**మిగిలి ఉన్న 16 మ్యాచ్‌లు**

ఐపీఎల్ టోర్నమెంట్‌లో ఇంకా 16 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. కాబట్టి బీసీసీఐ డబుల్ హెడర్లతో లీగ్‌ను పునఃప్రారంభించాలని యోచిస్తోంది. దేశవ్యాప్తంగా లీగ్ నిర్వహించడానికి భారత ప్రభుత్వం నుంచి బీసీసీఐ అనుమతి పొందకపోతే.. మిగిలిన మ్యాచ్‌లను బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలో నిర్వహించవచ్చు.

**ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకుంటాం- సైకియా**

ఐపీఎల్ పునఃప్రారంభం గురించి బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా మాట్లాడుతూ.. కొత్త షెడ్యూల్‌ను ప్రకటించే ముందు ప్రభుత్వ అనుమతి తీసుకుంటామని అన్నారు. ఈ సమయంలో ఐపీఎల్ ప్రాముఖ్యత నేపథ్యంలో దానిని తిరిగి ప్రారంభించే సమయాన్ని ఖరారు చేసే ముందు భారత ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవడం కూడా అవసరమని ఆయన అన్నారు. మొత్తం ప్రక్రియ సకాలంలో పూర్తయిన తర్వాత ఐపీఎల్ పునఃప్రారంభ తేదీని బీసీసీఐ త్వరలో ప్రకటిస్తుంది.

# పాకిస్థాన్‌కు మరో బిగ్ షాక్!

భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా క్రికెట్ కూడా నష్టపోయింది. ఐపీఎల్ 2025 ఒక వారం పాటు వాయిదా పడింది. పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025 కూడా ప్రస్తుతానికి రద్దు చేయబడింది. ఇప్పుడు పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. దాయాది దేశాల మధ్య ఉద్రిక్తతల వల్ల పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరగబోయే ఓ కీలక సిరీస్ కూడా రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి.

బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు పాకిస్థాన్ పర్యటన గురించి ఆలోచిస్తోంది. ఈ పర్యటన రెండు వారాల్లో ప్రారంభం కానుంది. బంగ్లాదేశ్ జట్టు మే 25 నుంచి జూన్ 3 మధ్య పాకిస్థాన్‌లో 5 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడవలసి ఉంది. ఈ మ్యాచ్‌లు ఫైసలాబాద్‌లోని ఇక్బాల్ స్టేడియం, లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరగనున్నాయి. భారత్, పాక్ మధ్య ఉద్రిక్తత కారణంగా పర్యటన సురక్షితమో కాదో బంగ్లాదేశ్ నిర్ణయించుకోలేకపోతోంది.

**ప్రకటన విడుదల చేసి బీసీబీ**

పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025లోని మిగిలిన 8 మ్యాచ్‌లను పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వాయిదా వేసింది. గతంలో దీనిని యూఏఈలో పూర్తి చేయాలని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. కానీ అక్కడ కూడా తిరస్కరించబడింది. పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆడుతున్న బంగ్లాదేశ్ కు చెందిన నహిద్ రాణా, రిషాద్ హుస్సేన్ దుబాయ్ వెళ్లారు. టీ20 సిరీస్ గురించి ప్రస్తావిస్తూ ఆటగాళ్ల భద్రత అత్యంత ముఖ్యమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది. అంతర్జాతీయ స్థాయిలో మ్యాచ్‌లు ఆడడానికి, సిద్ధం కావడానికి బంగ్లాదేశ్ జట్టు యూఏఈలో రెండు టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడుతుందని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రకటన పేర్కొంది. ఈ సిరీస్ వచ్చే వారం ప్రారంభమవుతుంది.




పాకిస్థాన్ పర్యటనకు సంబంధించి బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు పాకిస్థాన్ క్రికెట్ బోర్డుతో నిరంతరం సంప్రదిస్తోంది. ఆటగాళ్లు, సహాయక సిబ్బంది భద్రత అత్యంత ముఖ్యమైనదని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు పేర్కొంటోంది. పాకిస్థాన్ పరిస్థితిని పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఏదైనా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

**పాకిస్థాన్‌తో సన్నిహితంగా బంగ్లాదేశ్**

బంగ్లాదేశ్‌ను పాకిస్థాన్ కు దగ్గరగా ఉన్న దేశంగా పరిగణిస్తారు. పహల్గామ్ దాడి తర్వాత బంగ్లాదేశ్ రిటైర్డ్ మేజర్ జనరల్ ఏఎల్ఎం ఫజ్లూర్ రెహమాన్ సోషల్ మీడియాలో భారత్ పాకిస్థాన్‌పై దాడి చేస్తే.. బంగ్లాదేశ్ 7 ఈశాన్య భారత రాష్ట్రాలను స్వాధీనం చేసుకుంటుందని రాసుకొచ్చారు. ఇంత సన్నిహితంగా ఉన్న బంగ్లాదేశ్ కూడా తన క్రికెట్ జట్టు పాకిస్థాన్‌కు పంపేందుకు భయాందోళనకు గురవుతోంది.

చైతన్య రథం
సినిమా
సోమవారం 12 మే 2025





# బాలయ్య బర్త్ డేకి మరో మాస్ ట్రీట్!

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా ఇప్పుడు అవైటెడ్ అఖండ 2 చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం షూటింగ్ ఇపుడు శరవేగంగా కంప్లీట్ అవుతుండగా ఈ రానున్న జూన్ నెలలో బాలయ్య పుట్టినరోజు కానుకగా పలు ట్రీట్ లు తన సినిమాల నుంచి రానున్నాయి. ఇవి ఎలాగో ఉంటాయని అందరికీ తెలిసిందే. కానీ లేటెస్ట్ గా ఒక ఊహించని ట్రీట్ ఇప్పుడు ఖరారు అయ్యింది.

బాలయ్య నటించిన మాస్ హిట్ చిత్రాల్లో ఒకటైన "లక్ష్మీ నరసింహా" చిత్రం రీరిలీజ్ కి రావడం ఫిక్స్ అయ్యింది. మరి బాలయ్య పుట్టినరోజు జూన్ 10న కాగా దానికి ముందే జూన్ 7 నుంచి థియేటర్స్ లో రానున్నట్టుగా కన్ఫర్మ్ అయ్యింది. మరి ఈ చిత్రం ఎలాంటి రెస్పాన్స్ ని అందుకుంటుందో చూడాలి. ఇక ఈ చిత్రానికి జయంత్ సి పరాన్జీ దర్శకత్వం వహించగా మణిశర్మ సంగీతం అందించారు.

## బ్లో అప్



మాళవిక మోహన్

# దయచేసి అలాంటి పోస్టులు పెట్టకండి - రేణూ దేశాయ్

పవన్ మాజీ భార్య రేణూ దేశాయ్ భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం పై పెట్టిన పోస్ట్ ప్రస్తుతం వైరల్ గా మారింది. భారత్-పాకిస్థాన్ మధ్య పరిస్థితులు దారుణంగా మారిన సమయంలో సోషల్ మీడియాలో భారత్, పాక్‌కు సంబంధించిన వార్ వీడియోలు, ఫొటోలతో కూడిన పోస్టులు ఎక్కువగా వైరల్ అయ్యాయి. ఐతే, కొందరు యుద్ధంపై ఫన్నీ వీడియోలు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఇలాంటి పోస్ట్ ల పై తాజాగా నటి రేణు దేశాయ్ ఓ పోస్ట్ పెట్టారు.

ఇంతకీ, రేణు దేశాయ్ ఏం పోస్ట్ పెట్టారంటే.. 'ప్రస్తుతం భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ పరిస్థితులు తీవ్రతరమవుతున్నాయి. ఇలాంటి పరిస్థితిలో కొంతమంది వ్యూస్ కోసం ఫన్నీ రీల్స్, వీడియోలు చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. ఈ రోజు మనం భయంలేకుండా మన ఇళ్లల్లో నిద్రపోతున్నామంటే.. దానికి కారణం బార్డర్‌లో సైనికులు తమ ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తిస్తున్నారు కాబట్టే. దయచేసి వారి, వారి కుటుంబ సభ్యుల బాధను అర్థం చేసుకోండి. మన ప్రార్థనలే వారికి అండ. ఇలాంటి సున్నితమైన సమయంలో మనం ఐక్యంగా ఉండాలి. సబ్‌స్క్రైబర్లను పెంచుకోవాలనో, ఎక్కువగా వ్యూస్



రావాలనో వార్‌పై ఫన్నీ రీల్స్, వీడియోలు చేయడం కరెక్ట్ కాదు' అని రేణు దేశాయ్ తన పోస్టులో తెలిపారు.

# 'కూలీ'లో రోల్స్‌పై లోకేష్ ఇంట్రెస్టింగ్ క్లారిటీ!



ప్రస్తుతం సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా నటిస్తున్న అవైటెడ్ చిత్రం "కూలీ" కోసం అందరికీ తెలిసిందే. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన ఈ చిత్రంలో రజినీకాంత్ తో పాటుగా పాన్ ఇండియా లెవెల్లో బిగ్గెస్ట్ స్టార్స్ కూడా ఉన్నారు. తెలుగు నుంచి కింగ్ నాగార్జున, కన్నడ నుంచి ఉపేంద్ర, ఇలా అన్ని భాషలు నుంచి ప్రముఖ నటులు కూలీ సినిమాలో కనిపించగా అసలు వీరిపై లోకేష్ ఒక ఇంట్రెస్టింగ్ క్లారిటీ ఇచ్చారు.

ఈ చిత్రంలో వీరు కేవలం క్యామియో పాత్రధారులు కాదని కన్ఫర్మ్ చేసాడు లోకేష్. వారి ఉదాహరణకు విక్రమ్ సినిమాలోనే తీసుకుంటే సూర్య నుంచి ఫహద్ ఫాజిల్ వరకు ఎలా అయితే అంతా కథకు కనెక్ట్ అయ్యి ఉంటారో అదే విధంగా కూలీలో కూడా అన్ని పాత్రలు కనెక్ట్ అయ్యి ఉంటాయని వారిని ఎందుకు తీసుకున్నామో రేపు థియేటర్స్ లో ఆడియెన్స్ చూసినప్పుడు వారికే అర్థం అవుతుంది అని లోకేష్ ఒక చక్కని క్లారిటీ ఇచ్చారు.



# దర్శకుడికి కార్ గిఫ్ట్ ఇచ్చిన స్టార్ హీరోలు !

'96' ఫేమ్ ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో కార్తి, అరవింద స్వామి ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'మెయ్యజగన్'. తెలుగులో 'సత్యం సుందరం' పేరుతో విడుదల అయింది. ఫీల్‌గుడ్ కథతో వచ్చిన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. అయితే.. దర్శకుడు ప్రేమ్‌కుమార్ ఎన్నో ఏళ్ల కలను తాజాగా సూర్య, కార్తి నెరవేర్చారు. ప్రేమ్‌కుమార్ మహీంద్రా థార్ అంటే ఎంతో ఇష్టం. కాగా దాన్ని ఆయనకు సూర్య - కార్తి గిఫ్ట్ గా అందించారు.

ఈ గిఫ్ట్ పై ప్రేమ్‌కుమార్ ఆనందం వ్యక్తం చేస్తూ "మహీంద్రా థార్ అంటే నాకెంతో ఇష్టం. అది నా డ్రీమ్ వెహికల్. 5 డోర్ వెర్షన్ కోసం ఎంతోకాలంగా ఎదురుచూశా. మరీ ముఖ్యంగా Roxx AX 5L తెలుపు రంగు థార్ కోసం వేచి చూశాను. ఎట్టకేలకు అది మార్కెట్‌లోకి వచ్చింది. దాచుకున్న డబ్బుతో దానిని కొనుగోలు చేయాలనుకున్నా. కాకపోతే బుక్ చేశాక ఏడాది పాటు ఎదురుచూడాలని తెలిసింది. ఆ తర్వాత నా దగ్గర ఉన్న డబ్బు కూడా ఖర్చు అయిపోయింది. దీంతో నా కలను విరమించుకున్నా. ఐతే, సూర్య నాకోసం ఈ కారు కొని గిఫ్ట్‌గా ఇచ్చారు. కార్తి చేతుల మీదుగా కారు తాళాలు అందుకున్నా. దీనిని నేను గిఫ్ట్‌గా చూడను. ఒక అన్న తన తమ్ముడి కలను నెరవేర్చినట్లు చూస్తా" అని పోస్ట్ పెట్టారు.

# మోహన్ లాల్ మాస్ కంబ్యాక్..

*మరో 200 కోట్ల సినిమా*



మాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో మోహన్ లాల్ నుంచి ఈ ఏడాదిలో అది కూడా నెల వ్యవధిలోనే రెండు సినిమాలు రిలీజ్ చేశారు. 'ఎంపురాన్' చిత్రం తర్వాత 'తుడరుం' చిత్రాలు ఒకదాని తర్వాత ఒకటి తన నుంచి రిలీజ్‌కి రాగ ఇపుడు ఈ రెండు సినిమాలు కూడా భారీ హిట్ అయ్యాయి. మరి ఎంపురాన్ చిత్రం 300 కోట్ల మేర వరల్డ్ వైడ్ గ్రాస్ ని అందుకుంటే ఇపుడు తుడరుం ఏకంగా 200 కోట్ల క్లబ్ లో చేరిపోయింది.

మరి తన నుంచి బరోజ్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత వరుసగా రెండు ఈ రేంజ్ హిట్స్ ని తాను అందుకోవడం అనేది సెన్సేషనల్ మాస్ కంబ్యాక్ అని చెప్పవచ్చు. ఇలా మొత్తానికి మోహన్ లాల్ మాత్రం మళయాళ సినిమా దగ్గర భారీ రెవెన్యూస్ ని అందించారని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి తరుణ్ మూర్తి దర్శకత్వం వహించగా జేక్స్ బిజోయ్ సంగీతం అందించాడు.

# బుకింగ్స్ లో 'సింగిల్'కి సాలిడ్ రెస్పాన్స్!



మన టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీవిష్ణు హీరోగా కేతిక శర్మ అలాగే ఇవానా హీరోయిన్స్ గా దర్శకుడు కార్తిక్ రాజు తెరకెక్కించిన హిట్ చిత్రం "సింగిల్" కూడా ఒకటి. మరి ఈ చిత్రం శ్రీవిష్ణు నుంచి మరో హిట్ గా నిలవగా ప్రస్తుతం ఈ చిత్రం మంచి వసూళ్లు సహా మంచి ఓపెనింగ్స్ కూడా అందుకుంది. ఇలా వీకెండ్ కి సాలిడ్ నంబర్స్ సెట్ చేస్తున్న ఈ చిత్రం 2 రోజుల్లో బుక్ మై షోలో 1 లక్ష 50 వేలకి పైగా టికెట్స్ ని సేల్ చేసుకుంది. దీనితో ఆడియెన్స్ ఈ సినిమా పట్ల ఎంత ఆసక్తిగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ చిత్రానికి ఈ ఆదివారం కూడా మంచి బుకింగ్స్ కనబరుస్తుండగా మూడో రోజు కూడా మంచి వసూళ్లు అందుకోవడం ఖాయం అని చెప్పొచ్చు. ఇక ఈ చిత్రానికి విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందించగా గీతా ఆర్ట్స్ వారు సమర్పణలో ఈ చిత్రం విడుదలకి వచ్చింది.